


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక **PEN POWER TELUGU DAILY** ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక :168 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం శనివారం 22 ఫిబ్రవరి 2025 వెల : 5/-రూ॥
VOLUME :11 ISSUE :168 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM SAT 22 FEBRUARY 2025 PRICE : 5/- RS
Simultaneously Published form Visakhapatnam, Kakinada, Ongole Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Prakasam,Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur

## వైయస్ జగన్ రైతులను కలిస్తే తప్పేంటి?

- మిర్చి యార్డుకు వెళ్లడం ఇల్లీగల్ యాక్టివిటీ అయితే... మ్యూజికల్ నైట్ కు వెళ్లడం ఏ యాక్టివిటీ?: బొత్స
- కూటమి ప్రభుత్వానికి రైతులంటే గౌరవం లేదన్న బొత్స
- జగన్ పర్యటన తర్వాతే మిర్చి రైతుల సమస్యలు ప్రభుత్వానికి తెలిశాయని వ్యాఖ్య
- షర్మిల వ్యక్తిగత అజెండాతో మాట్లాడుతున్నారని విమర్శ



పెన్ పవర్ డెస్క్:కూటమి ప్రభుత్వానికి రైతులన్నా, వ్యవసాయమన్నా గౌరవం లేదని వైసీపీ ఎమ్మెల్సీ, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ విమర్శించారు. తమ అధినేత జగన్ నేరుగా మిర్చి యార్డుకు వెళ్లి మిర్చి రైతులు పడుతున్న ఇబ్బందిని అడిగి తెలుసుకున్నారని తెలిపారు. జగన్ పర్యటన తర్వాతే మిర్చి రైతుల సమస్యలు ప్రభుత్వానికి తెలిశాయని చెప్పారు. జగన్ వెళితే కానీ మిర్చి రైతుల సమస్యలు ప్రభుత్వానికి తెలియలేదా? అని ప్రశ్నించారు. మిర్చి రైతుల సమస్యలను తెలుసుకోవడానికి జగన్ వెళితే... ఆ పర్యటనను ఇల్లీగల్ యాక్టివిటీ అంటున్నారని మండిపడ్డారు. మరి మ్యూజికల్ నైట్ కు వెళ్లడం ఏ యాక్టివిటీ అవుతుందని ప్రశ్నించారు. మిర్చి యార్డుకు వెళ్లవద్దని ఎన్నికల కమిషన్ చెప్పలేదని అన్నారు. కోడి కత్తి కేసులో జగన్ హాజరుకాకపోతే కోర్టు నిర్ణయం తీసుకుంటుందని బొత్స చెప్పారు. భూ కుంభకోణాలపై వేసిన సిట్ నివేదికను ప్రభుత్వం బయటపెట్టాలని డిమాండ్ చేశారు. ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిల వ్యక్తిగత అజెండాతో మాట్లాడుతున్నారని... రాజకీయాల్లో వ్యక్తిగత అజెండాలకు తావు లేదని చెప్పారు. సూపర్ సిక్స్ హామీలను అమలు చేయడంలో చంద్రబాబు పూర్తిగా విఫలమయ్యారని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికలకు వైసీపీ దూరంగా ఉందని తెలిపారు.

## అతడి కథ ఒక స్ఫూర్తిదాయక జీవిత పాఠం

- శ్రీకాకుళం నుంచి హైదరాబాద్ వలసవెళ్లిన వ్యక్తి
- వెదురుబుట్టలు, విసనకర్రలు తయారు చేసి అమ్ముతూ ఉపాధి
- హ్యూమన్స్ ఆఫ్ హైదరాబాద్ పోస్టును షేర్ చేసిన చంద్రబాబు



పెన్ పవర్ డెస్క్:ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు సోషల్ మీడియాలో ఆసక్తికర పోస్టును పంచుకున్నారు. ఓ వ్యక్తి శ్రీకాకుళం జిల్లా నుంచి ఎన్నో ఏళ్ల కిందట హైదరాబాద్ కు వలసవెళ్లి అక్కడే వెదురు బుట్టలు, విసనకర్రలు, కొబ్బరి ఆకులతో పలు ఉత్పత్తులు తయారు చేస్తూ జీవిస్తున్న వైనాన్ని హ్యూమన్స్ ఆఫ్ హైదరాబాద్ అనే సోషల్ మీడియా హ్యాండిల్ పోస్టు చేసింది.

వివరాలు 2లో..



## చంద్రబాబు ఇప్పటికే మిర్చి రైతుల సమస్యలను కేంద్రానికి వివరించారు

- ఢిల్లీలో కేంద్ర వ్యవసాయమంత్రి శివరాజ్ సింగ్ తో రామ్మోహన్ సమావేశం
- ఈ సమావేశంలో పాల్గొన్న ఏపీ వ్యవసాయమంత్రి అచ్చెన్నాయుడు, అధికారులు
- శివరాజ్ సింగ్ కు రైతుల కష్టాలు తెలుసన్న రామ్మోహన్ నాయుడు

పెన్ పవర్ డెస్క్: కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, ఏపీ వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు మిర్చి రైతుల అంశంపై నేడు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ను కలిశారు. ఈ సమావేశంలో కేంద్ర వ్యవసాయ శాఖ కార్యదర్శి, ఇతర ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు. శివరాజ్ సింగ్ తో సమావేశం అనంతరం రామ్మోహన్ నాయుడు మీడియాతో మాట్లాడారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం తరపున మంత్రి అచ్చెన్నాయుడు, అధికారులు పాల్గొన్నారని తెలిపారు. ఏపీ మిర్చి రైతుల సమస్యలపై కేంద్రమంత్రితో సుదీర్ఘంగా

వివరాలు 2లో..

## గ్రూప్-2 అభ్యర్థుల పరిస్థితిని పట్టించుకోరా?

- గ్రూప్-2 మెయిన్స్ అభ్యర్థుల ఆందోళనలపై షర్మిల స్పందన
- రోస్టర్ విధానంలో తప్పులు సరిదిద్దాలంటూ అభ్యర్థుల డిమాండ్
- ఏపీపీఎస్సీ మొండిగా వ్యవహరించాల్సిన అవసరం ఏమొచ్చిందన్న షర్మిల



పెన్ పవర్ డెస్క్:గ్రూప్-2 మెయిన్స్ అభ్యర్థుల ఆందోళనలపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల స్పందించారు. గ్రూప్-2 అభ్యర్థులతో చంద్రబాబు ప్రభుత్వం చర్చించాలని డిమాండ్ చేశారు. 2023 డిసెంబరు 11వ తేదీన

వివరాలు 2లో..

## జగన్ వస్తే గౌరవించుకోవద్దా? మీరంతా చంద్రబాబు వద్దకు క్యూ కట్టలేదా?

- చంద్రబాబు, రేవంత్, కాంగ్రెస్, బీజేపీల వల్ల తెలంగాణకు ద్రోహం జరిగిందన్న జగదీశ్ రెడ్డి
- ఏపీ దోపిడీతో తెలంగాణలో నీటికి కటకట ఏర్పడే పరిస్థితి నెలకొందని మండిపాటు
- కేసీఆర్ ను విమర్శించేందుకు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కి సిగ్గుండాలని వ్యాఖ్య



పెన్ పవర్ డెస్క్:తెలంగాణకు జరిగిన ద్రోహానికి ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆయన శిష్యుడు రేవంత్ రెడ్డితో పాటు కాంగ్రెస్, బీజేపీలు బాధ్యులని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత జగదీశ్ రెడ్డి అన్నారు. నీటి వాటాల విషయంలో రేవంత్ ప్రభుత్వానికి కనీస సోయి కూడా లేదని మండిపడ్డారు. శ్రీశైలం, నాగార్జున సాగర్ ప్రాజెక్టుల్లో వాటాకు మించిన నీళ్లను ఏపీ తీసుకెళుతోందని చెప్పారు. సాగర్ ఎడమ కాలువ కింద సాగు, తాగునీటికి ఇబ్బంది పడే పరిస్థితి తలెత్తిందని

వివరాలు 2లో..

## ఆర్టీసీ బస్సుల్లో రాయితీలు, ఉచితాలపై మహారాష్ట్ర మంత్రి ఆసక్తికర వ్యాఖ్యలు

- రాయితీలు ఇచ్చుకుంటూ వెళితే ఆర్టీసీని నడపడం కష్టమవుతుందని వ్యాఖ్య
- మహిళలకు, వృద్ధులకు రాయితీ ఇస్తున్నామన్న రవాణా శాఖ మంత్రి
- ఈ పథకాలతో ఆర్టీసీకి రోజూ రూ.3 కోట్ల నష్టం వస్తోందన్న మంత్రి



పెన్ పవర్ డెస్క్:ఆర్టీసీ బస్సుల్లో రాయితీలు, ఉచితాలపై మహారాష్ట్ర రవాణా శాఖ మంత్రి ప్రతాప్ సర్నాయక్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రాయితీలు ఇచ్చుకుంటూ వెళితే ఆర్టీసీని నడపడం కష్టమవుతుందని ఆయన వ్యాఖ్యానించారు. మహారాష్ట్రలోని ధారాశివ్‌లో ఆయన మీడియాతో

వివరాలు 2లో..

## పవన్ కల్యాణ్ పై అనుచిత పోస్టు.. కేసు నమోదు

- ఇటీవల కుంభమేళాకు వెళ్లిన పవన్ కల్యాణ్
- భార్య, కుమారుడితో కలిసి పుణ్యస్నానం చేసిన పవన్
- మరో నటుడు సంపూర్ణేశ్ బాబుతో పోలుస్తూ హర్షవర్ధన్ రెడ్డి అనే వ్యక్తి పోస్ట్



పెన్ పవర్ డెస్క్:ఇతరులను కించపరిచేలా సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్న వారిపై కేసులు నమోదవు తున్నప్పటికీ... కొందరు మాత్రం తమ బుద్ధిని మార్చుకోవడం లేదు. తమకు నచ్చని వ్యక్తులపై అనుచిత పోస్టులు పెడుతూనే ఉన్నారు. తాజాగా ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పై హర్షవర్ధన్ రెడ్డి అనే వ్యక్తి ఎక్స్ వేదికగా పెట్టిన పోస్ట్ కలకలం రేపుతోంది. కుంభమేళాలో తన భార్య అనా, కుమారుడు అకీరా నందన్, దర్శకుడు

వివరాలు 2లో..

## వంశీకి వెన్నుపూసలో సమస్య ఉంది... జైల్లో కిందపడుకోలేకపోతున్నాడు

- విజయవాడ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న వల్లభనేని వంశీ
- జైల్లో వంశీని కలిసిన పేర్ని నాని
- ములాఖత్ అనంతరం మీడియాతో మాట్లాడిన మాజీ మంత్రి




పెన్ పవర్ డెస్క్:విజయవాడ జైల్లో ఉన్న గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని వైసీపీ నేత పేర్ని నాని నేడు పరామర్శించారు. వల్లభనేని వంశీతో ములాఖత్ అనంతరం జైలు బయటికి వచ్చిన పేర్ని నాని మీడియాతో మా ట్లాడారు. వంశీ జైల్లో బాగా ఇబ్బంది పడుతున్నాడని విచారం వ్యక్తం చేశారు. ఆరోగ్యం బాగా లేనందున జైల్లో కింద

వివరాలు 2లో..

## తెలంగాణ కాంగ్రెస్ లో బిగ్ వికెట్ డౌన్... కోనేరు కోనప్ప రాజీనామా

- గత ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ లో చేరిన మాజీ ఎమ్మెల్యే కోనప్ప
- తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు మంజూరైన ఫ్లై ఓవర్ ను ప్రభుత్వం రద్దు చేయడంతో అసంతృప్తి
- కాంగ్రెస్ పార్టీ దొంగల కంపెనీగా మారిందని మండిపాటు



పెన్ పవర్ డెస్క్:తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి ఎదురు దెబ్బ తగిలింది. సిర్పూర్ కాగజ్ నగర్ మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప కాంగ్రెస్ కు రాజీనామా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇకపై ఏ పార్టీలో చేరబోనని, స్వతంత్రంగా ఉంటానని చెప్పారు. లోక్ సభ ఎన్నికలకు ముందు బీఆర్ఎస్

వివరాలు 2లో..

## ప్రభుత్వం ఏర్పడి ఒక్కరోజు కూడా కాలేదు

### అతిషికి ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా కౌంటర్

- ఇన్నేళ్లు ఏం చేశారో చూసుకోవాలని ఎద్దేవా
- ఒకరోజు కూడా గడవకముందే ప్రభుత్వంపై విమర్శలేమిటని ప్రశ్న
- తొలి కేబినెట్ సమావేశంలో ఆయుష్మాన్ భారత్‌ను అందుబాటులోకి తెచ్చామన్న ముఖ్యమంత్రి



పెన్ పవర్ డెస్క్:మా ప్రభుత్వం ఏర్ప డి ఒక్కరోజు కూడా గడవలేదని, కానీ అప్పుడే విమర్శలు చేస్తున్నారని ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా మండిపడ్డారు. కాంగ్రెస్ 15 ఏళ్లు,

వివరాలు 2లో..



## జగన్ చేస్తున్న ఐప్యాక్ డ్రామాలను ప్రజలు ఛీ కొడుతున్నారు

- ప్రజలు రోడ్డు మీద నిలబెట్టినా జగన్ లో మార్పు రాలేదన్న రవీంద్ర
- జగన్ ఏం మాట్లాడుతున్నారో ఎవరికీ అర్థం కావడం లేదని ఎద్దేవా
- ఎన్నికల కోడ్ ఉన్నా మిర్చి యార్డుకు వెళ్లారని మండిపాటు

పెన్ పవర్ డెస్క్:వైసీపీ అధినేత జగన్ పై మంత్రి కొల్లు రవీంద్ర మరోసారి విరుచుకుపడ్డారు. పోలీసులను బెదిరించే నీచ రాజకీయాలకు జగన్ తెరలేపారని మండిపడ్డారు. దళిత యువకుడిని కిడ్నాప్ చేస్తే పోలీసులు కేసు పెట్టరా? అని ప్రశ్నించారు. ప్రజలు గుడ్డలు ఊడదీసి రోడ్డు మీద నిలబెట్టినా జగన్ లో మార్పు రాలేదని అన్నారు. ఆయన ఏం మాట్లాడుతున్నారో కూడా ఎవరికీ అర్థం కావడం లేదని ఎద్దేవా చేశారు.

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# ట్రంప్‌పై నాటో దేశాలు తిరుగుబాటు.

అమెరికాలో ట్రంప్ రాకతో? ప్రపంచ రాజకీయాలు ఎప్పుడూ లేనంత ఆసక్తికరంగా మారాయి.ప్రపంచ పెద్దన్నగా అమెరికాలో ట్రంప్ రాక.. అంతర్జాతీయంగా అనూహ్యమైన మార్పులకు కారణం అయ్యింది. ప్రెసిడెంట్ ట్రంప్ టారీఫ్‌ల థ్రెట్ నుండీ.. నాటో సైనిక ఖర్చుల వరకూ యూరప్‌ను ముప్పు తిప్పలు పెట్టడానికి రెడీ అయ్యారు. అసలు ఎన్నికలు గెలవడానికి ముందు నుండే యూరప్‌ను బెదిరించడం మొదలు పెట్టారు ట్రంప్. నాటోకి కేటాయింపులు పెంచని యురోపియన్ దేశాలపై రష్యాను ఉసిగొల్పుతానంటూ వార్నింగ్ ఇచ్చారు. అక్కడ మొదలైన ఈ రెవల్రీ ఇప్పుడు మరింత రాజుకుంది.ఉక్రెయిన్‌పై రష్యా చేస్తున్న యుద్ధంలో.. మధ్యవర్తిత్వానికి రెడీ అయిన ట్రంప్.. ఒంటి పోకడతో.. యూరప్ పెత్తనం అవసరంలేదని చెప్పారు. అంతేనా.. అవసరమైతే అభిప్రాయాలు తెలియజేయండి కానీ.. తగుదునమ్మా అని నిర్ణయాలు తీసుకోవద్దూ అంటూ రుబాబు చేశారు ట్రంప్. యూరప్‌తో సంబంధం లేకుండా సౌదీలో రష్యా అధికారులతో మంతనాలు మొదలుపెట్టారు. దీనితో? యురోపియన్ దేశాలు ఈగోపై బాంబ్ వేసినట్లయ్యింది. యూరప్ నాయకుల్లో ఆందోళన పెరిగింది.ఉక్రెయిన్ ఫ్యూచర్ గురించి రష్యాతో చేస్తున్న చర్చలకు అమెరికా తమను ఆహ్వానించకపోవడంతో యూరప్ దేశాలు తీవ్రమైన అసంతృప్తికి గురయ్యారు. దీనికి తోడు? యూరప్‌పై కక్ష్యగట్టిన రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌ను "అతి త్వరలో" కలవనున్నానని డొనాల్డ్ ట్రంప్ అనడం.. అదీ, తమ భద్రతా ఆందోళనలను అస్సలు పట్టించుకోకుండా ఏకపక్ష నిర్ణయం తీసుకోవడంపై యూరప్ నిప్పులు చెరుగుతోంది. అయితే, అమెరికాకు ఎదురెళ్లడానికి యూరప్ ఎలాంటి స్టెప్ తీసుకుంటుంది అనేది ఆసక్తిని రేపుతోంది. ఇప్పటికే, ఒత్తిడిలో ఉన్న యూరప్.. తమ రాజకీయ విభేదాలు, దేశీయ ఆర్థిక ఆందోళనలను పక్కనపెట్టి.. భద్రతా వ్యయాన్ని పెంచుతూ.. ఉక్రెయిన్ భవిష్యత్తుపై ఒకే తాటిపైకి ముందుకు వస్తాయా అన్నది చర్చనీయాంశమయ్యింది.ఉక్రెయిన్‌కు సాయంగా దళాలను పంపడం సాధ్యమేనా అనే సందేహాలు వస్తున్నాయి. ఉక్రెయిన్ వ్యవహారంలో మొదలైన చర్చల టేబుల్‌పై తమను తాము బలవంతంగా ఉంచుకోవడానికి యురోపియన్ యూనియన్ దేశాలు ప్రయత్నిస్తున్నాయా అనిపిస్తోంది. ఇక, డాలర్‌కు ప్రత్యామ్నాయంగా మరో కరెన్సీని తీసుకురాడానికి ప్రయత్నిస్తేనే.. బ్రిక్స్ దేశాలపై గుర్రుమన్న డొనాల్డ్ ట్రంప్.. అలాంటిది, యూరప్.. అమెరికాకు ఎదురెళితే.. ట్రంప్ ఏం చేస్తారో అనే చర్చ జరుగుతుంది. ఈ నేపథ్యంలో.. వచ్చే నాలుగేళ్లు.. యూరప్ వర్సెస్ ట్రంప్‌లా ప్రపంచ రాజకీయాలు మారాతాయా అనే డౌట్ వస్తోంది.ఇప్పటి వరకూ అమెరికాను అడ్డం పెట్టుకొని రష్యా దగ్గర కాలర్ ఎగరేస్తున్న యూరప్ దేశాలకు ఈ సందర్భం మరింత క్లిష్టంగా మారింది. అమెరికా అధ్యక్షుణ్ని యూరప్‌కు భాగస్వామి అని ఒప్పించడం అత్యవసరంగా మారింది. దానికి ఒక చిన్న అవకాశం కోసం వేచి చూస్తున్న యూరప్‌కు ట్రంప్ తీరు అడ్డంగా మారింది. అందుకే, పారిస్ సమావేశం ద్వారా ట్రంప్‌ను ఎలా తమ వైపుకు తిప్పుకోవాలా అనే ప్లాన్ చేస్తోంది యూరప్. ఇక, డొనాల్డ్ ట్రంప్ డిమాండ్ చేసిన రెండు ప్రధాన అంశాలపై యూరప్ ఉక్కిరిబిక్కిరి అవుతోంది.ఉక్రెయిన్ పోరాటంతో సంబంధం లేకుండానే నాటో కూటమి దేశాలు జిడిపిలో రెండు శాతం మొత్తాలను నాటో కోసం ఖర్చు చేయాలని ఎప్పటి నుంచో యూరప్ పైన అమెరికా ఒత్తిడి తెస్తోంది. యూరప్ రక్షణకు అమెరికా ఎందుకు మూల్యం చెల్లించాలని మొదటిసారి అధికారంలో ఉన్నపుడే ట్రంప్ ప్రశ్నించారు. అయితే, రెండోసారి గద్దెనెక్కిన తర్వాత.. ఇప్పుడు కనీసం 5 శాతం నాటోపై కూటమి దేశాలు ఖర్చుచేయాలని అంటున్నారు. అయితే, ఇప్పటి వరకూ నాటో దేశాల రక్షణ ఖర్చును అమెరికా దాదాపు 3.5 శాతం పెడుతుంటే.. రష్యాతో సరిహద్దును పంచుకునే పోలండ్, బాల్టిక్ దేశాలు కూడా తమ సైనిక బలగాలపై రెండు శాతాన్ని మించి ఖర్చు చేస్తున్నాయి.నాటోలో ప్రస్తుతం 32 సభ్యదేశాలు ఉన్నాయి. 1991లో సోవియట్ యూనియన్ పతనానంతరం తూర్పు యూరప్‌లోని అనేక దేశాలు నాటో కూటమిలో చేరాయి. అల్బేనియా, బల్గేరియా, హంగరీ, పోలండ్, చెక్ రిపబ్లిక్, స్లోవేకియా, రొమేనియా, లిథువేనియా, లాత్వియా, ఈస్టోనియా దేశాలు నాటో పంచన చేరాయి. ఇక, ఉక్రెయిన్ మీద రష్యా దండయాత్ర తర్వాత 2022లో స్వీడన్, ఫిన్లాండ్ నాటో సభ్యత్వం కోసం దరఖాస్తు చేసుకున్నాయి. దశాబ్దల తరబడి ఈ రెండు దేశాలు తటస్థంగా ఉన్నాయి. ఇక, రష్యాతో 13 వందల 40 కిలోమీటర్ల పొడవున సరిహద్దు కలిగిన ఫిన్లాండ్ 2023లో నాటోలో చేరింది.ఇక, 2024లో స్వీడన్ కూడా చేరింది. అయితే, స్వీడన్ చేరికను మొదట టర్కీ, హంగరీ వ్యతిరేకించినా చివరకు అంగీకరించాయి. స్వీడన్, ఫిన్లాండ్ చేరడం వల్ల 1990 తర్వాత నాటో భారీ విస్తరించినట్లయ్యింది. ఈ రెండు దేశాల నుంచి మిత్రరాజ్యాల సైన్యానికి మూడు లక్షల మంది సైన్యం జత కలిసినట్టయింది. ఇక, ఉక్రెయిన్, బోస్నియా, హెర్జ్‌గోవ్నియా, జార్జియా కూడా త్వరలో నాటోలో చేరడానికి ఆరాటపడుతున్నాయి.ట్రంప్ ప్రెసిడెంట్‌గా రెండోసారి పదవి చేపట్టిన తర్వాత.. పలు వివాదస్పద వ్యాఖ్యలతో ప్రపంచమంతా తనవైపు చూసేలా చేసుకున్నారు. ముందు, పనామా, మెక్సికో, కెనడాలను యునైటెడ్ స్టేట్స్‌లో చేర్చుకుంటామని చెప్పారు. అంత్య కీలక వ్యూహాత్మక ప్రాంతమైన గ్రీన్ లాండ్‌ను ఆక్రమించుకుంటానని కూడా అన్నారు. అయితే, ప్రస్తుతం ఐరోపా దేశమైన డెన్మార్క్ ఆధీనంలో ఉన్న గ్రీన్ లాండ్‌ను స్వాధీనం చేసుకోవడం అంత సులువైన పని కాదు. ఇప్పుడు.. యూరోపియన్ యూనియన్‌లో భాగమైన డెన్మార్క్, నాటో కూటమిలో సభ్యదేశంగా ఉన్న కెనడాలకు ట్రంప్ అంటే కాలిపోతోంది.

కాబట్టి యూరప్‌కు సొంత సైన్యం అవసరమని చాలా మంది అభిప్రాయపడుతున్నారనీ.. ఇప్పుడు ఆ టైం వచ్చిందని జెలెన్స్కీ అన్నారు. యూరప్, అమెరికా మధ్య ఉన్న చిరకాల బంధం ముగింపు దశకు చేరుకుందని, ఈ విషయాన్ని యూరప్ దేశాలు అర్థం చేసుకోవాలని ఇటీవల అమెరికా వైస్ ప్రెసిడెంట్ జేడీ వాన్స్ చేసిన వ్యాఖ్యల్ని జెలన్స్కీ మ్యూనిచ్‌లో జరిగిన భద్రత సదస్సుల్లో గుర్తు చేశారు. ఇక, శిక్షణా విన్యాసాల సాకుతో రష్యా తన మిత్రదేశమైన బెలారస్‌కు సైన్యాన్ని పంపాలని యోచిస్తోందని.. ఇది నాటో దేశాలకు ప్రమాదమని హెచ్చరించారు.అయితే, ఉక్రెయిన్ నాటో కూటమిలో చేరడంలో విఫలమైతే దేశ సైనిక సామర్థ్యాన్ని మరింత పెంచుకోవాల్సి ఉంటుందన్నారు ప్రెసిడెంట్ జెలెన్స్కీ. అమెరికా సైనిక మద్దతు లేకుండా తమ దేశం రష్యాను ఎదుర్కోలేదని ఒప్పుకున్నారు. కానీ, ప్రస్తుత పరిస్థితుల్లో తమకు ట్రంప్, సైనిక సహాయాన్ని ఆపివేసినా ఆశ్చర్యపోనక్కర్లేదని అన్నారు. కాగా, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇటీవల రష్యా అధ్యక్షుడు పుతిన్, జెలెన్ స్కీలతో ఫోన్‌లో మాట్లాడారు., ఉక్రెయిన్ విషయంలో రష్యాతో శాంతి చర్చలకు సిద్ధపడిన ట్రంప్.. యూరప్‌ను రెచ్చగొట్టే విధంగా ఒక పనిచేశారు. శాంతి పరిష్కారంలో భాగంగా ఏ దేశాలు ఉక్రెయిన్‌కు దళాలను మోహరించడానికి సిద్ధంగా ఉంటాయి..? రష్యాపై ఆంక్షలను పెంచడానికి ఏ ప్రభుత్వాలు సిద్ధంగా ఉంటాయి..? వాటిలో ఇప్పటికే ఉన్న వాటిని మరింత కఠినంగా అమలు చేయడం వంటి ఆరు అంశాలపై ప్రశ్నలతో కూడిన ఒక పత్రాన్ని అమెరికా యూరోపియన్ మిత్రదేశాలకు పంపింది. అయితే, నాటోలో అమెరికా రాయబారిగా ఉన్న జూలియాన్ స్మిత్ దీనిపై స్పందిస్తూ.. ఇలాంటి సంక్లిష్టమైన దౌత్య పనికి సాధారణంగా వారాల తరబడి సమావేశాలు జరుగుతాయనీ.. ఇలా ప్రశ్నాపత్రాలు నింపినంత మాత్రాన పరిస్థితిని చక్కదిద్దడం సాధ్యం కాదని అన్నారు.ఇక, పారిస్‌లో యూరప్ నాయకులు ఏది సాధించినా, ఉక్రెయిన్‌పై చర్చల్లో సీటు సాధించకపోతే.. అది యూరప్ సూసైడ్ చేసుకున్నట్లే అనుకోవాలి. ఇప్పుడు యూరప్ ముందున్న దారి? చివరి నిర్ణయం తీసుకోడమే. ముఖ్యంగా, భద్రతా పరంగా ఉక్రెయిన్ నుండి.. లేకపోతే.. యూరప్ నుండే దూరంగా ఉండాలని అమెరికా ప్లాన్ చేస్తే.. యూరప్ కచ్చితంగా తమ రక్షణ కోసం కఠినమైన నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుంది. తమ సైన్యాన్ని పెంచుకోవాలి. ఎందుకంటే, అమెరికా అడ్డులేకపోతే? రష్యాను ఆపడం ఎవరి తరం కాదు. దానికి, యూరప్ ఎప్పుడూ అప్రమత్తంగానే ఉండాలి.

# చంద్రబాబు ఇప్పటికే మిర్చి రైతుల సమస్యలను కేంద్రానికి వివరించారు

- మొదటి పేజీ తరువాయి
చర్చించా మని వెల్లడించారు. మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ ద్వారా రైతులను ఆదుకునేందుకు యత్నిస్తున్నామని రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. మిర్చి ఉత్పత్తి ఖర్చును లెక్కిస్తే ఎకరాకు రూ.11,600 వచ్చిందని వెల్లడించారు. రైతులకు రూ.11,600 కంటే ఎక్కువే అందేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. గతంలో మాదిరిగా ఇప్పుడు మిర్చి ఎగుమతులు జరగడంలేదని, మిర్చి ఎగుమతులు పెంచడంపైనా నేడు శివరాజ్ సింగ్ తో చర్చించామని తెలిపారు. మిర్చి ఎగుమతిదారులతో ఏపీలో సదస్సు నిర్వహించాలని నిర్ణయించామని అన్నారు. సలహాలు, సూచనల మేరకు మిర్చి ఎగుమతులు పెంచడంపై దృష్టి సారిస్తున్నట్టు వివరించారు. మిర్చి రైతుల ఆదాయం పెంచేందుకు ఆలోచిస్తున్నామని, ఇప్పటికే మిర్చి రైతుల సమస్యలను సీఎం చంద్రబాబు కేంద్రం దృష్టికి తెచ్చారని రామ్మోహన్ నాయుడు వెల్లడించారు.
"కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కు రైతుల కష్టం తెలుసు. నిన్న చంద్రబాబు వచ్చిన సమయంలో శివరాజ్ సింగ్ చౌహాన్ ఢిల్లీలో లేరు. అయినప్పటికీ ఆయన చంద్రబాబుతో మాట్లాడారు.

ఢిల్లీ వచ్చిన వెంటనే శివరాజ్ సింగ్ అధికారులతో మాట్లాడారు. మార్కెట్ ధర, పెట్టుబడి ఖర్చుల తేడాను భరించాలని నేటి సమావేశంలో ఆయనను కోరాం. ఉత్పత్తి ఖర్చును రూ.11,600కి పైగా ఉండేలా నిర్ణయించాలని ఐకార్ ను కోరాం" అని రామ్మోహన్ నాయుడు వివరించారు.

# తెలంగాణ కాంగ్రెస్ లో బిగ్ వికెట్ డౌన్... కోనేరు కోనప్ప రాజీనామా

- మొదటి పేజీ తరువాయి
పార్టీని వీడిన కోనేరు కోనప్ప కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆదిలాబాద్ జిల్లాలో కీలక నేతగా ఉన్న కోనప్ప ఏడాది పాటు కూడా కాంగ్రెస్ లో ఇమడలేకపోయారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు మంజూరు చేసిన ఫ్లై ఓవర్ ను రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేయడంతో ఆయన సీఎం రేవంత్ పై ఆగ్రహంతో ఉన్నారు. ఈ అంశంపై ఇప్పటికే పలుమార్లు బహిరంగంగా అసంతృప్తి వ్యక్తం చేసిన కోనప్ప తాజాగా పార్టీకి రాజీనామా చేశారు. కాంగ్రెస్ కు రాజీనామా చేసిన అనంతరం కోనప్ప చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. కాంగ్రెస్ పార్టీ దొంగల కంపెనీగా మారిందని ఆయన మండిపడ్డారు. సిర్పూర్ కాగజ్ నగర్ లో కొత్త బిచ్చగాళ్లు తిరుగుతున్నారని అన్నారు. కాంగ్రెస్ నాయకులను ప్రజలు గల్లా పట్టుకుని నిలదీయాలని పిలుపునిచ్చారు.
ఖకోనేరు కోనప్ప 2014 ఎన్నికల్లో బీఎస్పీ నుంచి పోటీ చేసి గెలుపొందారు. ఎన్నికల తర్వాత అధికార బీఆర్ఎస్ పార్టీలో చేరారు. 2018 ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి పోటీ చేసి గెలుపొందారు. 2023 ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి పాల్వాయి హరీశ్ చేతిలో ఓటమిపాలయ్యారు. అయితే ఆ ఎన్నికల్లో బీఎస్పీ నుంచి పోటీ చేసిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను బీఆర్ఎస్ లో చేర్చుకోవడంతో ఆయన అసంతృప్తికి గురయ్యారు. సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు. ఇప్పుడు కాంగ్రెస్ కు కూడా గుడ్ బై చెప్పారు. తాజాగా జరగనున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఎస్పీ అభ్యర్థికి ఆయన మద్దతు ప్రకటించారు.

# ప్రభుత్వం ఏర్పడి ఒక్కరోజు కూడా కాలేదు

- మొదటి పేజీ తరువాయి
ఆమ్ ఆద్మీ పార్టీ 13 ఏళ్లు ఢిల్లీని పాలించాయని, ఇన్నేళ్లు ఏం చేశారో చూసుకోవాలని హితవు పలికారు. కానీ తాము పీఠం ఎక్కి ఒకరోజు కూడా కాలేదు, తమపై విమర్శలు చేయడమేమిటని ప్రశ్నించారు. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన మొదటి రోజే తాము కేబినెట్ సమావేశాన్ని ఏర్పాటు చేసి, ఆయుష్మాన్ భారత్ యోజనను అందుబాటులోకి తీసుకువచ్చామని వెల్లడించారు. దీంతో ప్రజలకు రూ.10 లక్షల మేరకు వైద్య సహాయం అందుతుందని తెలిపారు. ప్రజలకు రూ.10 లక్షల విలువ చేసే వైద్య సహాయాన్ని ఆమ్ ఆద్మీ పార్టీ అమలు చేయలేదని విమర్శించారు.
పదమూడేళ్లు ఏమీ చేయని వారికి తమ ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కు లేదన్నారు. నరేంద్ర మోదీ నేతృత్వంలో ఢిల్లీ తన హక్కులన్నింటినీ పొందుతుందని అన్నారు. ముందు మీరు మీ పార్టీ గురించి చూసుకోవాలని హితవు పలికారు. ఆమ్ ఆద్మీ పార్టీని ఎంతోమంది వీడాలనుకుంటున్నారని వ్యాఖ్యానించారు. కాగ్ నివేదికను అసెంబ్లీలో పెడితే అన్ని విషయాలు తెలుస్తాయని ముఖ్యమంత్రి అన్నారు.
ఢిల్లీలో మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సాయం అందించే పథకాన్ని మొదటి కేబినెట్ సమావేశంలో ఆమోదిస్తామని బీజేపీ హామీ ఇచ్చిందని, కానీ మొదటి రోజు దానిని ఉల్లంఘించిందని మాజీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకురాలు అతిషి ఆరోపించారు. అతిషి విమర్శలకు ముఖ్యమంత్రి పైవిధంగా కౌంటర్ ఇచ్చారు.

# జగన్ చేస్తున్న ఐప్యాక్ డ్రామాలను ప్రజలు ఛీ కొడుతున్నారు

- మొదటి పేజీ తరువాయి
ఎన్నికల కోడ్ అమల్లో ఉందని అధికారులు చెప్పినా... రాజకీయ స్వార్థం కోసం గుంటూరు మిర్చి యార్డుకు జగన్ వెళ్లారని రవీంద్ర విమర్శించారు. పెయిడ్ ఆర్టిస్టులను రైతులుగా నిలబెట్టి ఐప్యాక్ డ్రామాలు చేశారని మండిపడ్డారు. జగన్ చేస్తున్న ఐప్యాక్ డ్రామాలను ప్రజలు ఛీ కొడుతున్నారని అన్నారు. మాజీ మంత్రి కొడాలి నాని చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ... అధికారం లేకపోతే ప్రజాసేవ చేయలేరా? అని ప్రశ్నించారు. తాము ప్రతిపక్షంలో ఉన్నా, అధికారంలో ఉన్నా ప్రజలకు జవాబుదారీగానే ఉన్నామని చెప్పారు. జగన్, వైసీపీ నేతల అరాచకాలు, విధ్వంసం, అవినీతితో నాశనమైన కృష్ణా జిల్లా ఖ్యాతిని తిరిగి తీసుకొచ్చేందుకు తామంతా కష్టపడుతున్నామని అన్నారు.

# వంశీకి వెన్నుపూసలో సమస్య ఉంది... జైల్లో కిందపడుకోలేకపోతున్నాడు

- మొదటి పేజీ తరువాయి
పడుకోలేకపోతున్నాడని తెలిపారు.
"వంశీకి వెన్నుపూసలో సమస్య ఉంది. అందుకే జైల్లో నేల మీద పడుకోలేకపోతున్నాడు. జైల్లో ఏదైనా గట్టు లేదా అరుగు ఉండే గది కేటాయించమని వంశీతో పాటు ఆయన శ్రీమతి కూడా జైలు అధికారులను రిక్వెస్ట్ చేశారు. వారి విజ్ఞప్తిని పరిశీలిస్తామని జైలు అధికారులు చెప్పారు. వంశీ కేసులో కిందిస్థాయి పోలీసుల నుంచి పోలీసు ఉన్నతాధికారుల వరకు దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారు. పాలన చేస్తున్న రాజకీయ నేతలను సంతృప్తిపరచడం కోసం, వారిని మానసికంగా ఆనందింపజేయడం కోసం పోలీసులు దారుణంగా కేసులు కడుతున్నారు. సత్యవర్ధన్ అనే వ్యక్తి 10వ తేదీన కోర్టుకు హాజరై... తనతో తప్పుడు కేసు పెట్టించారని జడ్జితో చెప్పుకున్నాడు. ఆ తర్వాత 11వ తేదీన ఐదు కంటే ఎక్కువ క్రిమినల్ కేసుల్లో ముద్దాయిగా ఉన్న ఫణికుమార్ అనే కరడుగట్టిన టీడీపీ కార్యకర్తతో ఫిర్యాదు చేయించారు. పోలీసులను, కోర్టులను తప్పుదోవ పట్టించారంటూ సత్యవర్ధన్ పై, వంశీపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.
12వ తేదీన సత్యవర్ధన్ అన్న కిరణ్ నుంచి మరో ఫిర్యాదు తీసుకుని
వంశీపై మళ్లీ కేసు నమోదు చేశారు. ఊహాజనిత అంశాలతో నాన్ బెయిలబుల్ సెక్షన్లతో తప్పుడు కేసు బనాయించారు. వంశీని అరెస్ట్ చేసి, రిమాండ్ కు పంపాక... ఆ సెక్షన్లకు అనుగుణంగా ఫిర్యాదును మార్చారు. ఇంతకంటే తప్పుడు కేసు ఇంకేముంటుంది?" అంటూ పేర్ని నాని ధ్వజమెత్తారు.

# జగన్ వస్తే గౌరవించుకోవద్దా? మీరంతా చంద్రబాబు వద్దకు క్యూ కట్టలేదా?

- మొదటి పేజీ తరువాయి
ఆవేదన వ్యక్తం చేశారు. ఏపీ దోపిడీతో తెలంగాణలో నీటికి కటకట ఏర్పడే పరిస్థితి నెలకొందని అన్నారు.కృష్ణా నీళ్ల దోపిడీ జరుగుతోందని, అడ్డుకోవాలని హరీశ్ రావు సలహా ఇస్తే... కాంగ్రెస్ నేతలు ఎదురుదాడి చేస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ నేతలపై మాట్లాడటం మానేసి... కేంద్ర ప్రభుత్వాన్ని, చంద్రబాబును ప్రశ్నించాలని సూచించారు. మన హక్కుగా ఉన్న 123 టీఎంసీల నీటి గురించి మాట్లాడాలని చెప్పారు. పక్క రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న జగన్ తెలంగాణకు వస్తే గౌరవించుకోవద్దా? అని ప్రశ్నించారు. మీరంతా చంద్రబాబు వద్దకు క్యూ కట్టలేదా? అని అడిగారు.
పదేళ్ల కేసీఆర్ పాలనలో సాగు, తాగు నీటికి ఎప్పుడూ ఇబ్బంది రాలేదని జగదీశ్ రెడ్డి అన్నారు. ప్రాజెక్టుల విషయంలో చంద్రబాబు, జగన్ ఒకే వైఖరితో ఉన్నారని చెప్పారు. తెలంగాణలో కేసీఆర్ ప్రాజెక్టులు కడుతుంటే కాంగ్రెస్ నేతలు కోర్టుల్లో కేసులు వేసి అడ్డుకున్నారని దుయ్యబట్టారు. పోతిరెడ్డిపాడును వ్యతిరేకించిన బీఆర్ఎస్ పార్టీ ఆనాడు రాజశేఖరరెడ్డి కేబినెట్ నుంచి బయటకు వచ్చిందని చెప్పారు.
సర్పంచ్ కి కూడా సమాధానం చెప్పలేని స్థాయి కాంగ్రెస్ నేతలదని... వీళ్లా కేసీఆర్ గురించి మాట్లాడేది అని మండిపడ్డారు. కేసీఆర్ ను విమర్శించేందుకు కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కి సిగ్గుండాలని అన్నారు. కేంద్ర మంత్రులుగా ఉండి రాష్ట్రానికి రావాల్సిన నీళ్లు సాధించడం చేతకాదా? అని ప్రశ్నించారు.

# ఆర్టీసీ బస్సుల్లో రాయితీలు, ఉచితాలపై మహారాష్ట్ర మంత్రి ఆసక్తికర వ్యాఖ్యలు

- మొదటి పేజీ తరువాయి
మాట్లాడుతూ, ఆర్టీసీ బస్సుల్లో మహిళలు, 75 ఏళ్లు పైబడిన వృద్ధులకు ఇస్తోన్న రాయితీతో సంస్థకు రోజూ రూ.3 కోట్ల మేర నష్టం వాటిల్లుతోందని తెలిపారు.ఇలాంటి పరిస్థితుల్లో ఆర్టీసీ కొత్తగా రాయితీలు ఇవ్వలేని పరిస్థితి నెలకొందని అన్నారు. ఇప్పటికే, ఆర్టీసీల్లో మహిళలకు 50 శాతం రాయితీ, 75 ఏళ్లు పైబడిన వారికి రాయితీ ఇస్తున్నామని ఆయన తెలిపారు. ఈ పథకాలతోనే ఆర్టీసీకి నష్టం వస్తోందని వెల్లడించారు. ఇలా అన్నింటా రాయితీలు ఇచ్చుకుంటూ వెళితే సంస్థను నడపలేమని ఆయన అన్నారు.

# అతడి కథ ఒక స్ఫూర్తిదాయక జీవిత పాఠం

- మొదటి పేజీ తరువాయి
ఈ పోస్టును షేర్ చేసిన ఏపీ సీఎం చంద్రబాబు... ఇది ఒక స్ఫూర్తిదాయక జీవితపాఠం అని కొనియాడారు. అతడి కథను పరిశీలిస్తే కష్టించి పనిచేసే స్వభావం, ఏపీ వాణిజ్య స్ఫూర్తిని ప్రతిబింబిస్తోందని తెలిపారు. కానీ, అతడు సొంతగడ్డను వదిలి అవకాశాలను వెతుక్కుంటూ వేరే ప్రాంతానికి వెళ్లడం తనను విచారానికి గురిచేసిందని చంద్రబాబు పేర్కొన్నారు.
ఏదేమైనా ఆ వ్యక్తి పనితనం, ఆశావహ దృక్పథం బాగా నచ్చాయని... తన కలలను, కళను కలగలిపి వస్తువులుగా మలిచి జీవనం సాగిస్తుండడాన్ని ప్రగాఢంగా అభిమానిస్తున్నానని వివరించారు. "ప్రస్తుతం కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని పునర్ నిర్మించడానికి, అవకాశాలను సృష్టించడానికి కృషి చేస్తోంది. ఆ వ్యక్తిలా నైపుణ్యం ఉన్న వారు స్వస్థలంలోనే ఉంటే ఎదిగేందుకు తోడ్పాటు అందిస్తాం" అని చంద్రబాబు ట్వీట్ చేశారు.

# గ్రూప్-2 అభ్యర్థుల పరిస్థితిని పట్టించుకోరా?

- మొదటి పేజీ తరువాయి
ఇచ్చిన నోటిఫికేషన్ రోస్టర్ విధానంలో తప్పులు ఉన్నాయని గ్రూప్-2 మెయిన్స్ అభ్యర్థులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని తెలిపారు. తప్పులను సరిదిద్దకుంటే నష్టం జరుగుతుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని వివరించారు. "న్యాయపరమైన ఇబ్బందులతో నోటిఫికేషన్ రద్దయ్యే పరిస్థితులు ఉంటాయని అంటున్నారు. రోస్టర్ విధానంలో తప్పుల తడకతో ఝూర ండ్ తరహాలో నోటిఫికేషన్ రద్దయి ఉద్యోగాలు పోయిన పరిస్థితులు ఇక్కడ కూడా ఎదురవుతాయని అభ్యర్థులు భయపడుతున్నారు. తప్పులు సరిదిద్దాలని అభ్యర్థులు కోరుతున్నారు. మరోవైపు అడ్వొకేట్ జనరల్ సైతం తప్పులు ఉన్నాయని కోర్టులో ఒప్పుకుంటే... హడావిడిగా ఈ నెల 23న పరీక్ష నిర్వహించాల్సిన అవసరం ఏమొచ్చిందని కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాం. ఏపీపీఎస్సీ మొండిగా వ్యవహరించాల్సిన పరిస్థితి ఏంటి? రాష్ట్రవ్యాప్తంగా రోడ్లపై గ్రూప్-2 మెయిన్స్ అభ్యర్థులు ఆందోళనలు చేస్తుంటే వారి విజ్ఞప్తిని పట్టించుకోరా? రోస్టర్ విధానంలో తప్పులు సరిదిద్దే అంశంపై మెయిన్స్ పరీక్ష నిర్వహణపై కూటమి ప్రభుత్వం వెంటనే ప్రకటన చేయాలి. ఆందోళనలో ఉన్న గ్రూప్-2 మెయిన్స్ అభ్యర్థులను పిలిచి చర్చించాలని కాంగ్రెస్ పార్టీ తరఫున సీఎం చంద్రబాబును డిమాండ్ చేస్తున్నాం" అంటూ షర్మిల ట్వీట్ చేశారు. గ్రూప్-2 మెయిన్స్ అభ్యర్థులు ఆందోళన చేపడుతున్న వీడియోను కూడా పంచుకున్నారు.

# పవన్ కల్యాణ్ పై అనుచిత పోస్టు.. కేసు నమోదు

- మొదటి పేజీ తరువాయి
త్రివిక్రమ్ శ్రీనివాస్, టీటీడీ సభ్యుడు ఆనందసా యిలతో కలిసి పవన్ కల్యాణ్ పుణ్యస్నానాలు ఆచరించిన సంగతి తెలిసిందే. వీరు పుణ్యస్నానాలు చేస్తున్న ఫొటోను మరో సినీనటుడు సంపూర్ణేశ్ బాబుతో పోలుస్తూ హర్షవర్ధన్ రెడ్డి ఒక ఫొటోను పోస్ట్ చేశాడు. ఈ పోస్ట్ పై జనసైనికులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. జనసేన నేత రిషికేశ్ కావలి టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. రిషికేశ్ ఫిర్యాదు మేరకు కావలి పోలీసులు కేసు నమోదు చేశారు.

# స్టార్ డైరెక్టర్ శంకర్ ఆస్తులను సీజ్ చేసిన ఈడీ

**రూ. 10 కోట్ల విలువైన శంకర్ ఆస్తుల జప్తు**

**ఈనెల 17న ఆస్తులను జప్తు చేసినట్టు తెలిపిన ఈడీ**

**కాపీరైట్ చట్టాన్ని ఉల్లంఘించిన కేసులో ఆస్తుల అటాచ్ మెంట్**




ప్రముఖ సినీ దర్శకుడు శంకర్ కు ఈడీ షాక్ ఇచ్చింది. మనీలాండరింగ్ చట్టం ప్రకారం రూ. 10 కోట్ల విలువైన స్థిరాస్తులను ఈడీ జప్తు చేసింది. ఈనెల 17వ తేదీన ఆస్తులను అటాచ్ చేసినట్టు తెలిపింది. 'రోబో' సినిమాను శంకర్ తన కథ 'జిగుబా'ను కాపీ కొట్టి తెరకెక్కించారంటూ ఆరూర్ తమిళనాథన్ అనే వ్యక్తి 2011లో పిటిషన్ దాఖలు చేశారు. శంకర్ కాపీరైట్, ఐటీపీ చట్టాలను ఉల్లంఘించారని పిటిషన్ లో పేర్కొన్నారు. మరోవైపు, ఈ కేసు విషయమై ఫిల్మ్ అండ్ టెలివిజన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇండియా నివేదిక కూడా శంకర్ కు వ్యతిరేకంగా వచ్చింది. కాపీరైట్ చట్టంలోని సెక్షన్ 63ని శంకర్ ఉల్లంఘించారంటూ ఆ నివేదిక ఆధారంగా ఈడీ స్పష్టం చేసింది. ఆ సినిమాకు పారితోషికంగా శంకర్ రూ. 15 కోట్లు అందుకున్నట్టు సమాచారం. 2010లో విడుదలైన 'రోబో' ఘన విజయం సాధించింది.

# పలు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే దగుమాటి



**కావలి పెన్ పవర్ ఫిబ్రవరి 20 :** కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి గురువారం పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పట్టణంలోని దొడ్ల మనోహర్ రెడ్డి కళ్యాణ మండపంలో యడవలి తిరుపతి రావు–శేషమ్మ కుమార్తె హిమబిందు వివాహం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే పాల్గొని నూతన వరుడును ఆశీర్వదించారు. అనంతరం కావలి పట్టణం 26వ వార్డు జనతాపేటకు చెందిన టీచర్ ప్రతాప్ తండ్రి గూడల భాస్కర్ రావు పెద్దకర్మ కార్యక్రమంలో పాల్గొన ఎమ్మెల్యే ఆయన నివాసానికి వెళ్లి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం కావలి పట్టణం 14వ వార్డు ముసునూరు అరుంధతి వాడ కు చెందిన టిడిపి కార్యకర్త పోతిపోక వెంకయ్య పెద్ద ఖర్మ కార్యక్రమంలో పాల్గొని ఆయన నివాసానికి వెళ్లి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు..ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అద్యక్షులు గుత్తికొండ కిషోర్,తిరివీధి ప్రసాద్,లింగం మాల్యాద్రి, వల్లేరి వెంకట కిరణ్ కుమార్,జనసేన నాయకుడు జాని, తదితరులు పాల్గొన్నారు.

పెన్ పవర్
పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా

# మాస్టర్ ప్లాన్ ప్రకారమే పెంచల కోన క్షేత్రం అభివృద్ధి చేస్తాం

- పెంచల కోన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకున్న దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి
- మేలో జరగనున్న బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తాం
- పెంచలకోనలోని శ్రీ పెనుశీల లక్ష్మీ నరసింహ స్వామి వారిని, ఆదిలక్ష్మి అమ్మవారిని, ఆంజనేయస్వామి వారిని వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణతో కలిసి దర్శించుకున్న మంత్రి ఆనం







**బ్యూరో రిపోర్ట్ పెన్ పవర్, నెల్లూరు ఫిబ్రవరి 21 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి శుక్రవారం నెల్లూరు జిల్లాలోని పెంచల కోన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకున్నారు. మంత్రి ఆనం తో పాటు వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ స్వామీవారిని దర్శించుకున్నారు.ఆలయ అర్చకులు, అధికారులు మంత్రి ఆనంకి ఆలయ మర్యాద లతో ఘన స్వాగతం పలికారు. మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, రాష్ట్ర ప్రజల సుభిక్ష, శాంతి, ఐశ్వర్యాల కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఆలయ అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించిన మంత్రి, భక్తుల సౌకర్యార్థం మరిన్ని చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వెంకటగిరి శాసన సభ్యులు కురుగుండ్ల రామకృష్ణ మరియు స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ ఈవో, అధికారులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# పథకాల అమలుకు వేగవంతమైన చర్యలు

## 20 సూత్రాల కార్యక్రమాల అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్



**బ్యూరో రిపోర్టర్ పెన్ పవర్ నెల్లూరు, ఫిబ్రవరి 21 :** భారత ప్రధాని, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కలలు కంటున్న వికసిత భారత్, స్వర్ణాంధ్ర లక్ష్య సాధన లో భాగంగా వివిధ పథకాల అమలుకు వేగవంతమైన చర్యలు తీసుకోవాలని 20 సూత్రాల కార్యక్రమాల అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్ సంబంధిత అధికారులకు సూచించారు. శుక్రవారం నగరంలోని జెడ్పి సమావేశం హాల్లో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలను జిల్లా కలెక్టర్ ఒ.ఆనంద్‌తో కలసి సమీక్షించారు. భారతదేశాన్ని విశ్వగురుగా తీర్చిదిద్దే క్రమంలో అమలు చేయాల్సిన విధానాలు, వాటి ద్వారా భవిష్యత్‌లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆనంద్ కేంద్ర ప్రభుత్వం ద్వారా జిల్లాలో అమలవుతున్న వివిధ రకాల పథకాల గురించి వివరించారు. అనంతరం 20 సూత్రాల కార్యక్రమాల అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్, జడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, జిల్లా కలెక్టర్ ఆనంద్ లతో కలిసి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం మెటీరియల్ కాంపోనెంట్ వినియోగం, జల్ జీవన్ మిషన్ అమలు తీరు, అమృత్ పథకం నిధుల వినియోగంతో సాధించిన ఫలితాలు, అమృత్ 2.0 లక్ష్యాలు, గ్రామీణసడక్ యోజన, లాక్ పతి దీదీ, గరీబ్ కళ్యాణ్ అన్నయోజన, పీఎంసూర్యఘర్, కుసుమ్, పీఎంఆవాసయోజన, పీఎం విశ్వకర్మ యోజన వంటి కేంద్ర ప్రాయోజిత పథకాల అమలు తీరుతో పాటు, జిల్లాను ఎలక్ట్రానిక్ హబ్‌గా, వస్తు తయారీ కేంద్రంగా మలచడానికి ప్రణాళికలు రచించడం, జిల్లాలో పారిశ్రామికీకరణ అభివృద్ధి తదితర అంశాల పైన జిల్లా కలెక్టర్, ఇతర అధికారులతో సమీక్ష చేయడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం నుండి వివిధ పథకాలకు మంజూరవుతున్న నిధులు అర్హులైన అందరికీ అందాలన్నారు. గత ప్రభుత్వంలో జల జీవన మిషన్ పథకాన్ని పూర్తిగా నిర్వీర్యం చేశారన్నారు. అదేవిధంగా ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద పూర్తయిన ఇళ్లలో కూడా లబ్ధిదారులు చేరలేదన్నారు. అలాగే అమృత్ పథకం వినియోగంలో కూడా నిధులు ఖర్చు పెట్టలేదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రులు కేంద్ర నిధుల కోసం తీవ్ర కృషి సల్పుతున్నారని, ఆయా పథకాలను మెరుగైన రీతిలో లబ్ధిదారులకు అందించుటకు అధికారులు కృషి చేయాలన్నారు. జిల్లాలోని సోమశిల, కండలేరు ప్రాజెక్టులు జిల్లాకే కాకుండా సమీప కడప, అన్నమయ్య జిల్లాలకు నీటి వనరులను అందించే సౌలభ్యం ఉన్నవని తెలిపారు. అదేవిధంగా పి ఎం సూర్యఘర్ యోజన పథకం ద్వారా ప్రతి ఇంటిని విద్యుత్ ఉత్పత్తి కేంద్రంగా మార్చాలనే ఉద్దేశంతో తయారు చేశారని, ఇందుకోసం విద్యుత్తు, సెర్ప్, మెప్మా, మున్సిపల్ శాఖల అధికారులు సంయుక్తంగా నిర్ణీత లక్ష్యసాధనకు కృషి చేయాలన్నారు. అదేవిధంగా రాష్ట్రీయ గోకుల్ మిషన్ ద్వారా మేలురకం పశువుల సంతాన ఉత్పత్తి పెంచడం, ఆవులు , గేదెలను సబ్సిడీ పైన రుణాలు అందించడం ద్వారా పాల ఉత్పత్తి పెంచి గ్రామీణులకు అదనపు ఆదాయం చేకూర్చడానికి కేంద్ర ప్రభుత్వం సహాయం చేస్తుందన్నారు.అలాగే జిల్లాలో కృష్ణపట్నం పోర్ట్, పూర్తి కావస్తున్న రామాయపట్నం పోర్ట్ చుట్టుపక్కల ప్రాంతాల్లో పరిశ్రమల ఏర్పాటు కు అవకాశాలు పుష్కలంగా ఉన్నాయన్నారు. జిల్లాలో ఉపాధి అవకాశాలు పెంచి జిల్లాను స్వర్ణాంధ్రలో భాగస్వామ్యం అయ్యే విధంగా అధికారులు చర్యలు తీసుకుని వికసిత భారత్ కు బాటలు వేయాలని కోరారు. ఈ సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

### దామవరం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టును

# సందర్శించిన ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా బృందం

**రన్ వే స్థలం త్వరితగతిన ఎయిర్‌పోర్ట్ నిర్మాణంపై అధికారులకు వివరించిన ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు**



**బ్యూరో రిపోర్టర్ పెన్ పవర్ నెల్లూరు, ఫిబ్రవరి 21 :** నెల్లూరు జిల్లా దగదర్తి మండలం దామవరం ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్‌ను శుక్రవారం సందర్శించిన ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా బృందం ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు, ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి, జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వంలో మనం భాగస్వామిగా వుండడంతో అనేక పరిశ్రమల ఏర్పాటుతో అభివృద్ధి పనులు మొదలవుతున్నాయని చెప్పారు. కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడు దగదర్తికి ఎయిర్‌పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా బృందాన్ని పరిశీలనకు పంపడం, ఎయిర్‌పోర్టు కార్యకలాపాలు వెంటనే మొదలు పెట్టాలని ఆదేశాలు ఇవ్వడం శుభపరిణామంగా చెప్పారు. ఇది ప్రారంభం అని ఇక ఆగదని ఎంపీ అన్నారు. నెల్లూరుజిల్లాలో బిపిసిఎల్, ఇండోసోల్ వంటి పెద్దపెద్ద పరిశ్రమలు ఏర్పాటుకానున్నాయని, మరిన్ని పరిశ్రమలు కూడా ముందుకొస్తున్నాయని, గ్రామస్థులకు ఇబ్బందులు లేకుండా పర్యావరణ నిబంధనలను మేరకు అనుమతులు ఇచ్చేలా ముందుకెళ్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర అభివృద్ధి ముఖ్యమంత్రి ఎంతో కష్టపడుతున్నారని చెప్పారు. కేంద్రంలోని మంత్రులను కలుస్తూ నిధుల మంజూరుకు సీఎం, డిప్యూటీ సీఎం కృషిచేస్తున్నట్లు చెప్పారు. ఇటీవల ఢిల్లీకి వెళ్లిన సందర్భంగా సీఎం, డిప్యూటీ సీఎంలు కేంద్ర జల్‌శక్తి మంత్రిని కలిసి జల్‌జీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి కొళాయి కనెక్షన్లు మంజూరుకు, పోలవరం అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని కోరినట్లు చెప్పారు. మన కూటమి ప్రభుత్వం ఎన్‌డిఏలో కీలకంగా వుండడంతోనే ఎయిర్‌పోర్టు పనులు ఇంత స్పీడ్‌గా మొదలవుతున్నాయని ఎంపీ చెప్పారు. రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజల చిరకాల కోరిక నెరవేరే సమయం ఆసన్నమైందని అన్నారు. దగదర్తి ఎయిర్పోర్ట్ ఏర్పాటుతో పారిశ్రామిక రంగానికి నెల్లూరు జిల్లా ఒక దిక్సూచిలా మరనుందన్నారు. 2019 జనవరి 6న సీఎం హోదాలో చంద్రబాబు విమానాశ్రయం ఏర్పాటుకు భూమి పూజ చేశారని, ఆ సమయంలో తాను కావలి ఇన్చార్జిగా పనిచేస్తున్నట్లు చెప్పారు. మళ్లీ ఇప్పుడు తాను ఎంపీగా ఉన్న సమయంలో విమానాశ్రయం పనులు ప్రారంభం కావడం చాలా సంతోషంగా ఉందన్నారు. సుమారు రెండేళ్లలోనే ఈ పనులన్నీ కూడా పూర్తయి విమానాశ్రయం అందుబాటులోకి వస్తుందని ఆయన చెప్పారు. రైతులందరూ కూడా తమ బిడ్డల తరువాయి 4లో..

### భారత దేశంలోనే దగదర్తి విమానాశ్రయం

# జిల్లాకు తలమానికం

**- కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి**



**కావలి పన్ పవర్ ఫిబ్రవరి 21 :** దగదర్తిలో విమానాశ్రయం ఏర్పాటుతో భారతదేశ పటంలో నెల్లూరు జిల్లా తలమానికంగా నిలవనుందని కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి అన్నారు. 2019లో దగదర్తి విమానాశ్రయం ఏర్పాటుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు భూమిపూజ చేశారని, గత ప్రభుత్వం పూర్తిగా విమానాశ్రయాన్ని నిర్లక్ష్యం చేయడంతో పనులు నిలిచిపోయాయన్నారు. కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్‌నాయుడు ప్రత్యేక కృషి, ఎంపీలు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, బీద మస్తాన్‌రావు చొరవతో మళ్లీ ఎయిర్‌పోర్టు మొదలయ్యాయని చెప్పారు. రామాయపట్నం పోర్టు, కృష్ణపోర్టుకు అనుసంధానంగా దగదర్తిలో ఎయిర్‌పోర్టు నిర్మించాలని, జిల్లాలో పారిశ్రామి ప్రగతి సాధించాలనే గొప్ప లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎయిర్‌పోర్టు ఏర్పాటుకు చర్యలు చేపట్టారని చెప్పారు. డిపిఆర్‌లు తయారుచేసి 96 కోట్ల నిధుల విడుదలకు కూడా సీఎం ఆదేశాలిచ్చినట్లు చెప్పారు. రైతులందరూ కూడా తమ బిడ్డల భవిష్యత్, ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం తమ భూములను ఇచ్చేందుకు సిద్ధంగా వున్నారని చెప్పారు. ఎయిరిండియా అధికారులు టెండర్లు, డిపిఆర్ మొదల్కెన ప్రక్రియలను పూర్తి చేయాలని కోరారు. అన్ని పనులు పూర్తయితే త్వరలోనే కేంద్ర పౌర విమానయాన మంత్రి రామ్మోహన్‌నాయుడు, సీఎం చంద్రబాబు చేతుల మీదుగా పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు చెప్పారు.

### జవహర్ భారతి నర్సింగ్ కళాశాలలో

# క్యాన్సర్‌పై అవగాహన సదస్సు




**కావలి పెన్ పవర్ ఫిబ్రవరి 21 :** కావలి పట్టణంలోని జవహర్ భారతి నర్సింగ్ కళాశాలలో శుక్రవారం క్యాన్సర్‌పై అవగాహన సదస్సు నిర్వహించడమైనది. ఈ కార్యక్రమానికి నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్తేర్ బ్యూలా అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన నెల్లూరు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ క్యాన్సర్ ఆసుపత్రి చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ టి.లక్ష్మీ మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తిస్తే దానిని నివారించడం, జీవిత కాలాన్ని పొడిగించడం సాధ్యమని తెలుపుతూ ప్రతి ఒక్కరూ క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని కోరారు. క్యాన్సర్ వ్యాధి మొదటి, రెండు దశలలో ఎలాంటి నొప్పిగాని ఇబ్బంది కానీ ఉండదని, మూడు నాలుగు దశల్లో మాత్రమే నొప్పి, బాధ ఉంటుందని తెలియజేశారు. అంతేకాక ముఖ్యంగా జంక్ ఫుడ్స్, మరలా మరలా కాగిన నూనెలతో చేసే ఆహార పదార్థాలు, కృత్రిమ రంగుల తో చేసే పిండి వంటలు మొదలైన వాటిని తీసుకునేటప్పుడు చాలా అప్రమత్తంగా, జాగ్రత్తగా ఉండాలని ప్రతి ఒక్కరిని కోరారు. అలాగే చిన్న వయసులో వాళ్ళు క్యాన్సర్ వ్యాక్సిన్ గడువు ప్రకారం వేసుకోవాలని తెలిపారు. నర్సింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాల్యం నుంచే మంచి ఆహారపు అలవాట్లు కలిగి ఉండాలని, అలాగే అనారోగ్యం సంభవించినప్పుడు దానికి గల పూర్వాపరాలను కూలంకషంగా తెలుసుకుని తగిన వైద్యంతో ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. జవహర్ భారతి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.సుబ్రహ్మణ్యం నాయుడు మాట్లాడుతూ తరువాయి 4లో..

# విధ్వంసం నుంచి పూర్వవైభవం దిశగా ఏపీ



**బ్యూరో రిపోర్టర్ పెన్ పవర్ నెల్లూరు, ఫిబ్రవరి 21 :** వెంకటాచలం మండలం కాకుటూరులో రూ.15 లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్లను శుక్రవారం సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ప్రారంభించారు. ముందుగా సోమిరెడ్డికి కాకుటూరు గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి మాట్లాడుతూ ఐదేళ్ల జగన్మోహన్ రెడ్డి పాలనలో ప్రధానంగా వ్యవసాయం, ఇరిగేషన్, ఆర్ అండ్ బీ శాఖలు మూతపడ్డాయి అన్నారు. ఇరిగేషన్ కాలువలు కనీసం పూడికతీతకు నోచుకోలేదు అని వైసీపీ నేతలు పనులు చేయకుండానే బిల్లులు చేసేసుకున్నారన్నారు. ఆర్ అండ్ బీ శాఖ పరిధిలో గుంతలు కూడా పూడ్చలేక రహదారులను అస్తవ్యస్తంగా మార్చారు అని వ్యవసాయ శాఖ పరిధిలో అయితే బిందు తుంపర్ల సేద్యం లేదు..యాంత్రీకరణ లేదు..సూక్ష్మ పోషకాలు లేవు కేంద్ర ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్ ఇచ్చే పథకాలను కూడా మూలనపెట్టేశారు. దేశవ్యాప్తంగా అమలైన పథకాలను ఏపీలో కనిపించకుండా చేశారు.

సెంట్రల్ గవర్నమెంటు 60 శాతం నిధులు ఇచ్చే డ్రిప్ ఇరిగేషన్ పథకం ఐదేళ్లు ఊసేలేకుండా పోయింది. వైసీపీ ప్రభుత్వంలో వ్యవసాయ శాఖ మంత్రి కలెక్షన్లలో మునిగితేలితే ఇరిగేషన్ మినిస్టర్ డాన్సులకు పరిమితమయ్యారు అని అన్నారు. ఒక విధ్వంసకరమైన పాలన నుంచి బయటపడిన ఏపీ కూటమి ప్రభుత్వ పాలనలో పూర్వవైభవం దిశగా ముందుకు సాగుతోంది అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆశీస్సులతో సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెడుతున్నారు అని ప్రజలకు తాగునీరు అందించే జలజీవన్ మిషన్ ను గత ప్రభుత్వం పట్టించుకోలేదు. ఇప్పుడు ఆ పథకాన్ని తిరిగి అమలు చేసి రిజర్వాయర్ల ద్వారా తాగునీరు అందించే ప్రయత్నం జరుగుతోంది అన్నారు. జలజీవన్ మిషన్ ను ఎందుకు చేయలేకపోయారు. పోలవరం ప్రాజెక్టును ఎందుకు కట్టలేకపోయారు. ఏపీని రాజధాని లేని రాష్ట్రంగా ఎందుకు మిగిలిచ్చారు అన్నారు. జగన్ రెడ్డి ఏటా ప్రకటిస్తామన్నా జ్యాబ్ కాలెండర్ ఏమైపోయింది...డీఎస్సీ నోటిఫికేషన్లు ఏమైపోయాయో ఒక ముఖ్యమంత్రికి ఎలాంటి లక్షణాలు ఉండకూడదో అలాంటివన్నీ పెట్టుకుని రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడు అన్నారు. మిర్చికి రూ.7 వేలు ధర నిర్ణయిస్తూ 2020లో జీఓ ఎంఎస్ నెం 28 ఇచ్చిన జగన్ రెడ్డి ఈ రోజు మొసలి కన్నీరు కారుస్తున్నారు.మా కూటమి ప్రభుత్వం మిర్చి రైతులకు అండగా ఉంది. కేంద్ర ప్రభుత్వంతో నిరంతరం సంప్రదింపులు జరుపుతోంది. ధర కూడా రోజురోజుకీ పెరుగుతోంది అని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి మొదట తోడబుట్టిన చెల్లెలు మాటకు సమాధానం చెప్పాలని నా స్నేహితుడు కాకాణికి హితవు పలుకుతున్నాను అన్నారు. ఐదేళ్లు చేసిన పాపాలకు కాకాణి లాంటి వారు నోరుమూసుకుని ఉండాలి. దమ్ముంటే షర్మిల మాటలకు సమాధానం చెప్పాలి జగన్మోహన్ రెడ్డి పరువు రాష్ట్రం, దేశంలోనే కాదు ఇంట్లో కూడా పోయింది అని విక్రమ సింహపురి యూనివర్సిటీ ఏర్పాటు కోసం కాకుటూరు రైతులు తమ భూములను త్యాగం చేశారు. గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో ఏడుగురు నిర్వాసితులకు ఉద్యోగాలు ఇప్పిచ్చాం. వైసీపీ హయాంలో కాకాణి ఆయన చెంచాలు కలిసి 69 ఉద్యోగాలు అమ్ముకున్నారు అన్నారు. భూములు కోల్పోయిన రైతుల పిల్లలకు ఉద్యోగాలు ఇప్పించాల్సిన బాధ్యతను విస్మరించి ఉద్యోగాలకు రేటు కట్టారు. ఈ రోజుకీ 48 మంది నిర్వాసితులు ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నారు అని తెలిపారు.

### కూటమి ప్రభుత్వ పాలనతో రాష్ట్రానికి మంచి





స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్యాలకు అనుగుణంగా

## అధికారులు పని చేయాలి : మంత్రి డోలా



**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు,పెన్ పవర్ ఫిబ్రవరి 21 :** స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్యాలకు అనుగుణంగా అధికారులు బాధ్యతాయుతంగా పని చేయాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా బాల వీరాంజనేయస్వామి అన్నారు. శుక్రవారం తూర్పు నాయుడుపాలెంలోని తన క్యాంపు కార్యాలయంలో కొండపి నియోజకవర్గ రెవిన్యూ, హౌసింగ్, పంచాయతీరాజ్, వెలుగు, డ్వామా, ఇంజనీరింగ్ అధికారులతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్యాలకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించుకొని అధికారులు బాధ్యతాయుతంగా పని చేయాలని అన్నారు. యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పనతోపాటు రైతుల ఆదాయాన్ని పెంచుతూ, మహిళల ఆర్థికాభివృద్ధికి కృషి చేసేలా, జీరో పేదరికం, ఈజ్ ఆఫ్ లివింగ్, సామాజిక మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించుకొని వాటికి అనుగుణంగా పనిచేయాలన్నారు. ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు, డ్రెయిన్లు, కరెంట్ పోల్స్ తప్పని సరిగా ఏర్పాటు చేయడంతో పాటు పచ్చదనం, పరిశుభ్రతకు ప్రాధాన్యతనివ్వాలన్నారు. అనంతరం రెవిన్యూ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మంత్రి మాట్లాడుతూ భూరీ సర్వేను అత్యంత పగడ్బందీగా నిర్వహించి రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. గత ప్రభుత్వ హయాంలో నియోజకవర్గంలో జరిగిన ఫ్రీ హోల్డ్ ల్యాండ్స్ అక్రమాలు గుర్తించాలని ఆదేశించారు. ప్రభుత్వం పేదలకు ఇచ్చే ఇళ్ల స్థలాల కోసం అనువైన ప్రభుత్వ భూములను గుర్తించాలన్నారు. పరిశ్రమలకు భూములు కేటాయించే అంశంలో రైతులు, కలెక్టర్ తో సంప్రదించి ఎలాంటి సమస్యలు తలెత్తకుండా కేటాయింపులు జరపాలని సూచించారు. గృహ రుణాలకు అవసరమైన పొజిషన్ సర్టిఫికెట్, కుల ధ్రువీకరణ పత్రాలు, విద్యార్థులకు కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు సకాలంలో అందజేయాలన్నారు. అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి అన్ని సేవలు అందిస్తూ ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని మంత్రి అన్నారు.

## వైసీపీ ప్రచార విభాగ అధ్యక్షుడుగా పుల్లా శ్రీనివాసులు రెడ్డి



**కావలి పెన్ పవర్, ఫిబ్రవరి 21 :** కావలి నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రచార విభాగం అధ్యక్షుడుగా కావలి పట్టణ 34 వార్డు ఇంచార్జ్ పుల్లా శ్రీనివాసులు రెడ్డిని నియమించినట్లు రాష్ట్ర పార్టీ కేంద్ర కార్యాలయం ఒక ప్రకటనలో పేర్కొనింది.వైసీపి పార్టీలో క్రమశిక్షణ కలిగిన కార్యాకర్తగా కావలి పట్టణ 34 వార్డు ఇంచార్జ్ గా విశేష సేవలు అందించిన శ్రీనివాసులు రెడ్డిని పార్టీలో మరింత సేవలను ఉపయోగించుకొనేలా ప్రచార విభాగం అధ్యక్షుడుగా నియమించడం జరిగింది. అయితే ఈ సందర్భంగా పుల్లా శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ వైసీపీ పార్టీలో చేరిన నాటి నుంచి నన్ను ఒక తమ్ముడుగా చేరదీసి ప్రేమ, అభిమానులు చూపిస్తున్న కావలి మాజీ ఎమ్మెల్యే, వైసీపీ ఇంచార్జ్ ప్రతాప్ కుమార్ రెడ్డి ఆశీస్సుల తో నాకు ఈ పదవి రావటానికి కారణం అని నా జీవితాంతం ప్రతాప్ కుమార్ రెడ్డికి రుణపడి ఉంటానన్నారు.అలానే నాపై నమ్మకం ఉంచి ఈ పదవి ఇచ్చిన పార్టీ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డికి పార్టీ కేంద్ర నాయకత్వానికి ఎల్లప్పుడూ కృతజ్ఞతడుగా ఉంటానని పార్టీ అభివృద్ధి కోసం మరింత కృషి చేస్తానని శ్రీనివాసులు రెడ్డి తెలియజేశారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు భాష దినోత్సవం




**ఉదయగిరి పెన్ పవర్, ఫిబ్రవరి 21 :** ఉదయగిరి మండల పరిధిలోని గడ్డంవారి పల్లి గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు భాష దినోత్సవం, అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం వేడుకలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ.మాలకొండయ్య, తెలుగు ఉపాధ్యాయిని జి.పద్మావతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం మాట్లాడుతూ దేశ భాషల యందు తెలుగు లెస్సా, అని అత్యంత మధురమైన, తీపి మాతృభాష తెలుగు అని తెలిపారు. విద్యార్థు లకు వక్తృత్వ, వ్యాసరచన, చిట్టి కథలపోటీలు, చమత్కారం పద్యాలు, చాటు పద్యాలు, క్విజ్ యందు పోటీలు నిర్వహించారు. తెలుగు ఉపాధ్యాయిని మాట్లాడుతూ మనం రోజు జీవన శైలిలో మాతృ భాష ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ నారాయణ స్వామి వారి దేవస్థానంలో

## 67వ సప్తాహ్నిక మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు

దేవస్థానాన్ని సందర్శించిన ఎమ్మెల్యే ఉగ్ర



**సి.యస్ పురం.పెన్ పవర్, ఫిబ్రవరి 21 :** సిఎస్పురం మండలం మిట్టపాలెంలో వెలసిన పుణ్యక్షేత్రం శ్రీ నారాయణస్వామి వారి దేవస్థానంలో 67వ సప్తహ్నిక మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు నిర్వహించుచున్న సందర్భంగా కనిగిరి శాసన సభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహరెడ్డి దేవస్థానమును సందర్శించి ఏర్పాట్లు పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు సందర్భంగా దేవస్థానమునకు వచ్చు ప్రతిభక్తుడికి ఎటువంటి అసౌకర్యము కలగకుండా ఏర్పాట్లు చేయాలని ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీగిరిరాజు నరసింహబాబు, ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని చిన్నఆదినారాయణ వార్లను ఆదేశించారు. ఏర్పాట్లలో భాగంగా భక్తులకు త్రాగు నీటి సౌకర్యము, భక్తులు ఎండకు ఇబ్బందిపడకుండా ఎక్కడిఅక్కడ టెంట్లు, టాయిలెట్స్ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. బ్రహ్మోత్సవాల తదుపరి అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా దేవస్థానము యొక్క మాస్టర్ ప్లాన్ తయారు చేయించవలెనని కార్యనిర్వహణాధికారిని ఆదేశించారు. అదేవిధంగా అలయం ఆవరణలో చెట్లు ఎక్కువగా పెంచాలని ఆదేశించారు. తదుపరి శ్రీ స్వామి వారి ధర్వాజ ముఖద్వారమునకు 30 కేజీల వెండితోడుగు చేయించిన దాతలు పామూరు గ్రామస్తులు బహునాధం శివప్రసాద్ ఆచారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కొమ్మినేని వెంకటరావు, బొబ్బూరి రమేష్, పాలపర్తి నారాయణరావు, ఎంసీ మాలకొండయ్య, అమడసాని బాల కేశవరెడ్డి, దొనపాటి మోహన్ రెడ్డి, చావా సుబ్బయ్య, షేక్ నాయబ్ రసూల్, పోకల మాలాద్రి, మండల నాయకులు గ్రామస్తులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జె.వి.వి. ఆధ్వర్యంలో వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు




**కావలి పెన్ పవర్, ఫిబ్రవరి 21 :** జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా కావలి పట్టణ జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఫిబ్రవరి 21 నుండి 28 వరకు జరిగే సైన్స్ డే వారోత్సవాల సందర్భంగా మొదటి రోజు శుక్రవారం కావలి రెడ్ క్రాస్ భవన్‌లో ఉదయం వ్యాసరచన పోటీ నిర్వహించారు. జేవీవీ పట్టణ కమిటీ బాధ్యులు డా.పి. శివప్రసాద్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో సంవత్సరమంతా వివిధ కార్యక్రమాలుజరు గుతుంటాయని, సమాజంలో పేరుకునివున్న మూఢ విశ్వాసాలను తొలగించి శాస్త్రీయ దృక్పథాన్ని పెంచి, పర్యావరణాన్ని పరిరక్షించుకునే క్రమంలో జనవిజ్ఞాన వేదిక పయనం సాగిస్తున్నదని, దీనిలో భాగంగా ఫిబ్రవరి 28 సర్ సి. వి. రామన్, రామన్ ఎఫెక్ట్ కనుగొన్న రోజును 'సైన్స్ డే 'గా దేశవ్యాప్తంగా జరుపుకుంటారని, రేపటి పౌరులైన నేటి బాలల్లో శాస్త్రీయత పెంచేవిధంగా వివిధ అంశాలను ఎంపికచేసి, వివిధ పోటీలను ఈ వారం నిర్వహిస్తున్నామని తెలియజేసినారు. ఈరోజు జరిపే వ్యాసరచన పోటీ నేటి ప్రబల సమస్యగాబోతున్న "నీటి వనరుల సక్రమ వినియోగం, నీటి వృధాను అరికట్టడం పై విద్యార్థులకు ఆలోచన పెంచేవిధంగా జరుపుతున్నట్లు చెప్పారు. వ్యాస రచనన పోటీలో 8,9,10 తరగతుల విద్యార్థులు సీనియర్లుగా, 6, 7 తరగతుల విద్యార్థులు జూనియర్లుగా పోటీనిర్వహించారు. స్కూళ్ల నుండి విద్యార్థులు పాఠశాలకు ఒక్కో విభాగం నుండి ముగ్గురు చొప్పున పాల్గొన్నారు.

అదేవిధంగా మధ్యాహ్నం నిర్వహించిన చిత్రలేఖన పోటీలో 23 పాఠశాలల నుండి సీనియర్స్ 65 మంది, జూనియర్స్ 21 పాఠశాలల నుండి 63 మంది విద్యార్థులు పాల్గొన్నారు. చిత్రలేఖన పోటీకి సీనియర్స్‌కు "స్వచ్ఛభారత్ – మనదేశం" జూనియర్లకు, "మాఇల్లే స్వచ్ఛతకు మారుపేరు" అనే అంశాలు ఇవ్వడం జరిగింది. ఈ పోటీల్లో భాగంగా శనివారం ఉదయం వక్తృత్వ పోటీ సాయంత్రం, సందేశాత్మక పాటల పోటీ జరుగుతాయని జేవీవీ అధ్యక్షులు తోట.వెంకటేశ్వర్లు తెలియజేశారు. రేపు ఉదయం జరగనున్న వక్తృత్వ పోటీకి జూనియర్లకు"ప్లాస్టిక్ సమాజం కోసం కలిసి పనిచేద్దాం." అనే అంశం, సీనియర్లకు "హరిత వనాలు



పెంచడంలో నేనుముందుంటా. అనే అంశాన్ని ఇవ్వడంజరిగిందని అయన వివరించారు. ఈ కార్యక్రమంలో జేవీవీ పట్టణ కోశాధికారి సుబ్బరామశర్మ, కె. హరినార పరెడ్డి, షేక్.ఖాదర్ బాషా, సి.శారద, ఏ మణయ్య, ప్రసాదరావు, కె.జాన్, జానకిరామ్, కె.నారాయణ తదితరులు పాల్గొన్నారు.

విశ్వోదయ బాలుర ఉన్నత పాఠశాలలో

## ఘనంగా అంతర్జాతీయ మాతృభాషాదినోత్సవం వేడుకలు



**కావలి పెన్ పవర్, ఫిబ్రవరి 21 :** కావలి పట్టణంలోని స్థానిక విశ్వోదయ బాలుర ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు ఎన్.ద్వారకనాథ్ చౌదరి అధ్యక్షత వహించారు. విశ్రాంత ప్రధానోపాధ్యాయిని సి.శారద ముఖ్యవక్తగా పాల్గొని మాట్లాడుతూ ప్రపంచంలో ఉన్న 7,000 భాషల్లో ఎక్కువ వాడుకలో ఉన్నభాషలకే దీర్ఘకాలిక మనుగడ ఉంటుందని మాతృభాషను అమ్మభాష అనడం వెనుక తల్లిగర్భం నుండి భూగర్భం మీద పడినప్పటి నుండి జీవించినంతకాలం మాట్లాడు కునే గొప్ప భాష మాతృభాషగా ప్రత్యేకతగా విలసిల్లుతుందన్నారు. బంగ్లాదేశ్ ఏర్పడినప్పుడు మాతృభాషగా ఉర్దూ ను ప్రకటించిన దానికి వ్యతిరేకంగా, బెంగాలీని ప్రతిపాదించాలని జరిగిన ఉద్య మంలో నల్గురు విద్యార్థులు ప్రాణత్యాగం చేయడంతో ఐక్య రాజ్యసమితి అనుబంధ సంస్థ ,'యూనెస్కో ' ఫిబ్రవరి 21 వ తేదీని అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని ప్రకటించి ఏ ఏ దేశాలు ఆయా దేశాల మాతృభాషలను అభివృద్ధి చేసుకునేందుకు ప్రభుత్వాలు కృషిచేసే రోజుగా మాతృభాషా దినోత్సవాన్ని జరుపుకోవాలని పిలుపునిచ్చిందన్నారు. ఆంధ్రప్రదేశ్ మాతృభాష తెలుగు సర్వతోముఖ అభివృద్ధికి ప్రభుత్వంతోపాటు వివిధ సంస్థలు విద్యాలయాలు కృషి చేయాలన్నారు. వాడని వస్తువు చెడిపోయినట్లే వాడకపోతే మాతృభాష మృతభాషగా మారుతుందన్నారు. సామాజిక కార్యకర్త మాలకొండారెడ్డి మాట్లాడుతూ గ్రాంధికంగా ఉన్న తెలుగును వ్యావహారిక భాషోద్యమ నేత గిడుగు రామమూర్తి ప్రజల వాడుక భాషగా ఎలా మార్చారో వివరిస్తూ తెలుగులో డిక్షనరీని తెచ్చి తెలుగుభాషకు ఎనలేని కృషి ఆంగ్ల మేధావి బ్రౌన్ ఎలా కృషి చేశారో వివరించారు. ఇంగ్లీష్ మీడియం లో విద్యానాభ్యసించినా తెలుగును ఖచ్చితంగా అభ్యసించి అభివృద్ధి చేయడానికి గ్రంధాలయాన్ని ఉపయోగించుకోవాలని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు హిందీ పండిట్ జి. కల్యాణి, టీ.శ్రీనివాసరెడ్డి, పిఈటీ కె.శివకుమార్ రెడ్డి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సోమవారం కార్పొరేషన్ రుణాలపై ఇంటర్వ్యూ : ఎంపీడీవో సిహెచ్ శ్రీదేవి




**కావలి రూరల్, పెన్ పవర్ ఫిబ్రవరి 21 :** కావలి రూరల్ మండల పరిధిలో కార్పొరేషన్ రుణాలకు అప్లై చేసుకున్న లబ్ధిదారులకు ఈనెల 24వ తేదీ అనగా సోమవారం ఉదయం 10 గంటలకు కావలి మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ పంచాయితీల ఏరియా బ్యాంకు అధికారుల సమక్షంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో సిహెచ్ శ్రీదేవి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బీసీ మరియు కాపు కార్పొరేషన్ ద్వారా రుణాలు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ రుణాలకు సంబంధించి కావలి రూరల్ మండల పరిధిలో దాదాపు 600 మంది లబ్ధిదారులు అప్లై చేసుకోవడం జరిగిందన్నారు. వీరందరికీ వివిధ బ్యాంకుల ద్వారా రుణాలు పొందడం కొరకు అర్హతను నిర్ణయించుట నిమిత్తం దరఖాస్తు చేసుకొని ఉన్న ప్రతి ఒకరికి సోమవారం ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. కావున రుణాల కొరకు దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్క లబ్ధిదారులు సోమవారం ఉదయం 10 గంటలకు మండల పరిషత్ కార్యాలయంలో హాజరు కావలసినదిగా ఈ సందర్భంగా కోరారు.

## ఈనెల 24న పీఎం కిసాన్ 19వ విడత అమౌంట్ విడుదల

రైతులందరూ ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి : మండల వ్యవసాయాధికారి బి.సంపత్ కుమార్



**సి.యస్.పురం, పెన్ పవర్, ఫిబ్రవరి 21 :** ఈనెల 24వ తేదీన పీఎం కిసాన్ 19వ విడత అమౌంట్ విడుదల చేయడం జరుగుతుందని ఆలోపు రైతులందరు రైతు సేవా కేంద్రం నందు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి బి.సంపత్ కుమార్ తెలిపారు చంద్రశేఖరపురం మండలంలోని రెడ్డిగారి పల్లి, పెద్దగోగులపల్లి, చింతపూడి గ్రామాలలో ఫార్మర్ రిజిస్ట్రేషన్ నమోదు ప్రక్రియను పరిశీలించారు. మండల వ్యవసాయధికారి బి.సంపత్ కుమార్ మాట్లాడుతూ గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈనెల 24 న మధ్యాహ్నం 2 గంటలకు పిఎం కిసాన్ పథకం యొక్క 19వ విడతను డబ్బులు విడుదల చేస్తారు అని తెలిపారు. కావునా పీఎం కిసాన్ అమౌంట్ పడే రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవలెనని తెలిపారు. మన మండలంలో ఎక్కువ మంది వలసదారులు ఉన్నారు గనుక గ్రామంలో ఉండే రైతులు సహకారంతో వారి ఫోన్ నంబర్స్ తీసుకొని ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకొనే విధంగా చేయవలిసినటు వంటి భాద్యత గ్రామ వ్యవసాయ సహాయకులపై ఉందని తెలిపారు. ఫార్మర్ రిజిస్ట్రీ అనేది భూమి కలిగిన ప్రతీ రైతుకు ఒక ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య ఇవ్వడం ద్వారా వ్యవసాయ సేవలను, సులభతరం, పారదర్శకంగా మరింత అందుబాటులోనికి తీసుకురావడం ఈ ప్రాజెక్టు యొక్క ముఖ్య ఉద్దేశమని తెలిపారు. గుర్తింపు సంఖ్య ఉన్న రైతులకు మాత్రమే పెట్టుబడి సాయం కింద ఇచ్చేటటువంటి పిఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, పంట నష్ట పరిహారం, పంటల బీమా, పంట రుణాలు, వ్యవసాయ పనిముట్లపై సబ్సిడీ వర్తిస్తాయని తెలిపారు. రైతు గుర్తింపు సంఖ్య అనేది రైతు రిజిస్టరీ పోర్టల్ నందు రైతు వివరాలు నమోదు చేసిన తర్వాత భూమి గల ప్రతి రైతుకు కేటాయించబడి 11అంకెల ప్రత్యేక గుర్తింపు సంఖ్య అని తెలిపారు. కావున రైతులు ఆధార్ నెంబరు, ఆధారు నెంబర్ కు లింక్ అయినటువంటి ఫోను నెంబరు మరియు పట్టాదారు పాస్ పుస్తకం లేదా 1బి తీసుకొని మీకు దగ్గరలో గల రైతు సేవా కేంద్రం దగ్గరకు వెళ్ళినట్లయితే ఫార్మర్ రిజిస్టరీ పోర్టల్ నందు రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం రైతులు మరియు అధికారులు ఫార్మర్ రిజిస్టరీ గురించి ప్రచారం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి పావలి శ్రీనివాసులు, గ్రామ వ్యవసాయ సహాయకులు ఎ.వెంకటేశ్వర్లు, రవిరాశేఖర్, గ్రామంలోని రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రోస్టర్ విధానాన్ని సరిచేసి పరీక్షలు నిర్వహించాలి : ఏఐవైఎఫ్ డిమాండ్



**కార్పొరేషన్ ఒంగోలు,పెన్ పవర్ ఫిబ్రవరి 21 :** గ్రూప్–2 పరీక్షల్లో రోస్టర్ విధానం సరి చేసిన తరువాతనే పరీక్షలు నిర్యహించాలని అఖిల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) మాజీ రాష్ట్ర కార్యదర్శి కె.వీరారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 23న జరిగే గ్రూప్–2 పరీక్షలు రోస్టర్ విధానం సరి చేసిన తరువాత నిర్యహించాలని జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ప్లే కార్డులతో ధర్నా నిర్యహించారు. వీరారెడ్డి మాట్లాడుతూ సంవత్సరాలు గడుస్తున్న నిరుద్యోగ సమస్యను రాష్ట్ర ప్రభుత్వం పరిస్కారం చేయలేదని, డిఎస్సీ ప్రకటలో అలసత్యం వహిస్తూ నిరుద్యోగులకు ఉపాధి కల్పనలో కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో యువతకి ఇచ్చిన హామీ అమలు చేయాలని అన్నారు. డిఎస్సీ వెంటనే విడుదల చేసి యువతకి ఉపాధి కల్పించాలని అన్నారు. ధర్నా లో సిపిఐ నగర సహాయ కార్యదర్శి శ్రీరామ శ్రీనివాసరావు, బాషా, సలోమాన్, విజయరాజ్, సంపత్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

జవహర్ భారతి నర్సింగ్ కళాశాలలో

## క్యాన్సర్‌పై అవగాహన సదస్సు

**(3వ పేజీ తరువాయి)** క్యాన్సర్ వ్యాధి చెడు అలవాట్లు ఉన్న వారికి మాత్రమే వస్తుందని, మిగతా వారికి రాదని అపోహతో ఉండటం, గంభీరంగా, ధైర్యంగా ఉండటం సరికాదని కొంత వయసు తర్వాత క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని కోరారు. అలాగే జవహర్ భారతి స్వయం ఉపాధి కోర్సుల సంచాలకులు డాక్టర్ ఆర్. మాల్యాద్రి ప్రసంగిస్తూ ఆరోగ్యమే మహాభాగ్యం అని పెద్దలు చెప్పిన నానుడిని గుర్తు చేస్తూ ప్రతి ఒక్కరూ వ్యాయామం, నడక, యోగ క్రమం తప్పకుండా చేసుకుని తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కోరారు. అనంతరం విశ్వోదయ రెక్టర్ డి. వినయకుమార్ రెడ్డి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్, జవహర్ భారతి డిగ్రీ కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని క్యాన్సర్ వ్యాధి పట్ల అవగాహన కల్పించుకున్నారు.

దామవరం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టును

## సందర్శించిన ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా బృందం




**(3వ పేజీ తరువాయి)** భవిష్యత్తు కోసం భూములను ఇచ్చేందుకు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారని, ఎవరికి ఇబ్బందులు లేకుండా నష్టపరిహారం చెల్లించేందుకు కలెక్టర్ చర్యలు చేపట్టినట్లు చెప్పారు. జిల్లా కలెక్టర్ ఆనంద్ మాట్లాడుతూ దగదర్తి లో విమానాశ్రయం ఏర్పాటుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ప్రక్రియ మొదలుపెట్టినట్లు చెప్పారు. విమానాశ్రయం ఏర్పాటు పరిశీలనకు ఢిల్లీ నుంచి విచ్చేసిన కేంద్ర బృందానికి జిల్లా యంత్రాంగం తరపున పూర్తిగా సహాయ సహకారాలు అందిస్తున్నట్లు చెప్పారు. విమానాశ్రయం ఏర్పాటుకు ఎంపీ గారు ఎంతో



కృషి చేస్తున్నట్లు చెప్పారు. మొత్తం 1400 ఎకరాల భూములు అవసరం కాగా, ఇప్పటికే 700 ఎకరాల భూసేకరణ పూర్తయినట్లు చెప్పారు. మిగిలిన భూసేకరణ ప్రక్రియను కూడా రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా నష్టపరిహారం చెల్లించేందుకు అన్ని చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ వివరించారు. విమానాశ్రయం ఏర్పాటుకు రైతులందరూ కూడా సహకరించి జిల్లా అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని ఈ సందర్భంగా కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మల్లికా జయరాజ్ డీజీఎం ఎయిర్ ఎయిర్ పోర్ట్ ఆఫ్ అథారిటీ ఢిల్లీ, పరివిందర్ తివారీ. డీజీఎం ఢిల్లీ, సీజేంద్ర కుమార్ రెడ్డి కడప సుజీన్ రాజు, చెన్నై ఎయిర్ పోర్ట్ అధికారులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్న కాకర్ల



**వింజమూరు పెన్ పవర్, ఫిబ్రవరి 21 :** వింజమూరు మండల కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్ వీధిలో నారాయణ పుల్లయ్య నూతన గృహప్రవేశ కార్యక్రమంలో శుక్రవారం ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ పాల్గొని వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వింజమూరు మండల కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పౌర సరఫరాల గోదాంలో పని చేస్తున్న హమాలీ కార్మికుల

## సమస్యలు పరిష్కారం చేయాలి



**గిద్దలూరు పెన్ పవర్ ఫిబ్రవరి 21 :** గిద్దలూరు సివిల్ సప్లై రైస్ గోడౌన్ దగ్గర సివిల్ సప్లై హమాలీ కార్మికులు శుక్రవారం నిరసన తెలియజేసి సమస్యలపై గిద్దలూరు రైస్ గోదాం డిటి వాసుదేవరావు కు పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సివిల్ సప్లై హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు కె తిరుమలరావు పి శ్రీనివాసులు మాట్లాడుతూ పౌరసరఫరా సంస్థలో పనిచేస్తున్న హమాలీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. గత వైకాపా ప్రభుత్వ హయాంలో హమాలీ కూలి రేట్లు 25 రూపాయల నుండి 28 రూపాయలకు పెంచుతామని ఒప్పందం జరిగిందని నేటికీ కూలీ రేట్లు పెంచిన జీవో అమలు చేయలేదని ఆవేదన వ్యక్తంచేశారు. 2024 జనవరి నుండి పెంచిన హమాలీ కూలీరేట్లకు అరియర్స్ ఇవ్వాలన్నారు. సమస్య పరిష్కారం కాకపోతే పౌరసరపరా గొడవల్లో ఉన్న రేషన్ బియ్యం లోడింగ్ అన్లోడింగ్ చేయబోమనిపేర్కొన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో సివిల్ సప్లై హమాలీ యూనియన్ నాయకులు ఓబులేసు, ఎన్ వీరయ్య, ఎస్ పిచ్చి రెడ్డి, హమాలీ కార్మికులు పాల్గొన్నారు.

# తెలుగును పాలనా భాషగా పటిష్టంగా అమలు చేయాలి



**లింగసముద్రం పెన్ పవర్ ఫిబ్రవరి 21**

తెలుగు భాషను పాలనాభాషగా పటిష్టంగా అమలు చేయాలని లోక్ సత్తా ఉద్యమ సంస్థ సమన్వయ కమిటీ సభ్యులు ఎం.మాలకొండ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. మండలంలోని విలేకరులతో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ పాలన కార్యక్రమాలన్నీ తెలుగులోనే నిర్వహించాలన్నారు. ప్రాథమిక విద్యను మాతృభాషలో కనీసం 30 శాతం అభ్యసించుకుంటే అది మృత భాషగా మారుతుందని యునెస్కో హెచ్చరించిందన్నారు. జిల్లాలో అధికార భాష శాఖల ఏర్పాటు చేసి తీరుతిన్నెల పై పరిశీలించాలని కోరారు. రచయితలు కవులు కళాకారులు మేధావులు నిరంతరం తెలుగు భాషకు వన్ని తెచ్చే విధంగా కృషి చేయాలన్నారు. వ్యవహారిక భాష పితామహుడు గిడుగు రామ్మూర్తి పంతులు వారిని స్ఫూర్తిగా తీసుకొని భాష పరిరక్షణకు రాష్ట్ర తెలుగు అధికార భాషా సంఘం ప్రత్యేకమైన చర్యలు తీసుకొని నిరంతరం కృషి చేయాలని కోరారు.

# తెలుగును పాలనా భాషగా పటిష్టంగా అమలు చేయాలి



**లింగసముద్రం పెన్ పవర్ ఫిబ్రవరి 21:**

తెలుగు భాషను పాలనాభాషగా పటిష్టంగా అమలు చేయాలని లోక్ సత్తా ఉద్యమ సంస్థ సమన్వయ కమిటీ సభ్యులు ఎం.మాలకొండ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. మండలంలోని విలేకరులతో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ పాలన కార్యక్రమాలన్నీ తెలుగులోనే నిర్వహించాలన్నారు. ప్రాథమిక విద్యను మాతృభాషలో కనీసం 30 శాతం అభ్యసించుకుంటే అది మృత భాషగా మారుతుందని యునెస్కో హెచ్చరించిందన్నారు. జిల్లాలో అధికార భాష శాఖల ఏర్పాటు చేసి తీరుతిన్నెల పై పరిశీలించాలని కోరారు. రచయితలు కవులు కళాకారులు మేధావులు నిరంతరం తెలుగు భాషకు వన్ని తెచ్చే విధంగా కృషి చేయాలన్నారు. వ్యవహారిక భాష పితామహుడు గిడుగు రామ్మూర్తి పంతులు వారిని స్ఫూర్తిగా తీసుకొని భాష పరిరక్షణకు రాష్ట్ర తెలుగు అధికార భాషా సంఘం ప్రత్యేకమైన చర్యలు తీసుకొని నిరంతరం కృషి చేయాలని కోరారు.

# కోవిలంపాడు పాఠశాలలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం

**సి యస్ పురం, పెన్ పవర్, ఫిబ్రవరి 21**

సి యస్ పురం మండలం కోవిలంపాడు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివప్రసాద్ సూచనల మేరకు తెలుగుదేశం పార్టీ నాయకులు అమడసాని బాలకేశవరెడ్డి ఆధ్వర్యంలో విద్యా కమిటీ చైర్మన్ సందలూరి బాలకాశయ్య పాఠశాల ఆవరణలో జెసిబి సహాయంతో క్లీన్ అండ్ గ్రీన్ పనులు చేపట్టారు పాఠశాల ఆవరణలో ముల్లకంప, పిచ్చి చెట్లు చెత్తాచెదారం, చుట్టుపక్కల గడ్డిని తొలగించారు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివప్రసాద్ మాట్లాడుతూ పాఠశాల పరిసరాల పరిశుభ్రతే లక్ష్యంగా కృషి చేసి, పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ అధిక ప్రాధాన్యత ఇవ్వాలని మన పరిసరాలు పరిశుభ్రతగా ఉంచు కొని మనము ఆరోగ్యం గా ఉండాలని అవగాహన కల్పించారు ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది విద్య కమిటీ చైర్మన్ బాల కాశయ్య ను అభినందించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివప్రసాద్, గోను చంద్రశేఖర్ రెడ్డి, నీటి సంఘం అధ్యక్షులు దొనపాటి మోహన్ రెడ్డి, కేశవరెడ్డి, పాపిజెన్ని తిరుపతయ్య పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# భూమి ఆరోగ్యం - రైతు భవిష్యత్తు

## పిపిఎల్ ప్రతినిధుల సందేశం






**బ్యూరో పెన్ పవర్ ప్రకాశం ఫిబ్రవరి 21:**

చీమకుర్తి మండలం పి.నాయుడుపాలెం గ్రామంలో పారదీప్ ఫాస్ఫేట్స్ లిమిటెడ్, జై కిసాన్ నవరత్న సంయుక్తంగా "పీఎం-ప్రణామ్: కిసాన్ సంగోష్ఠి" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జై కిసాన్ అభివృద్ధి ప్రయోగశాల శాస్త్రవేత్త డాక్టర్ సుధానంద హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ సుధా ఆనంద మాట్లాడుతూ, నేటి ఆధునిక వ్యవసాయంలో మట్టి పరీక్ష ఒక కీలక అంశంగా మారిందని పేర్కొన్నారు. రైతులు భూమికి అవసరమైన 14 రకాల పోషక పదార్థాలలో కేవలం మూడింటినే అందిస్తున్నారని, దీని వల్ల భూమి సహజ పోషక స్థాయిలు క్రమంగా తగ్గిపోతూ తెగుళ్ల ప్రభావం పెరుగుతోందని వివరించారు. ముఖ్యంగా వాణిజ్య పంటలు, కూరగాయల సాగుదారులు తప్పనిసరిగా మట్టి పరీక్షలు నిర్వహించుకోవాలని సూచించారు.

**మట్టి పరీక్ష ద్వారా లభించే ప్రయోజనాలు:**

భూమిలోని పోషకాల స్థాయిని అర్థం చేసుకోవచ్చు.

సరైన ఎరువులను సరైన మోతాదులో ఉపయోగించవచ్చు.

తెగుళ్ల నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవచ్చు.

నాణ్యమైన పురుగు మందులు మరియు ఎరువులు మాత్రమే వినియోగించాలి.

నకిలీ ఉత్పత్తులను తప్పించుకోవాలి, ఎందుకంటే అవి భూమికి, పంటకు హానికరంగా ఉంటాయి.

సమగ్ర సస్య రక్షణ పద్ధతులను అనుసరించాలి.

నీటి యాజమాన్యం పై దృష్టి పెట్టాలి.

**నానో యూరియా వినియోగంపై ఎస్ఎండి రఫీ విశ్లేషణ...:** మార్కెటింగ్ డెవలప్మెంట్ ఆఫీసర్ ఎస్ఎండి రఫీ మాట్లాడుతూ, నేటి వ్యవసాయరంగంలో యూరియా వినియోగం అధికంగా ఉండటమే కాదు, ఇది మట్టికి హానికరమని చెప్పారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు నానో యూరియాను అభివృద్ధి చేసినట్లు వివరించారు.

**నానో యూరియా ప్రయోజనాలు...:** మొక్కలు ఎరువులను సమర్థవంతంగా వినియోగించుకుంటాయి.

యూరియా వినియోగం గణనీయంగా తగ్గుతుంది.

పర్యావరణానికి హాని తగ్గిపోతుంది.

రైతులకు ఖర్చు తగ్గుతుంది.

ఈ సాంకేతికతను రైతులు స్వీకరించి ప్రయోగాత్మకంగా ఉపయోగిస్తే వ్యవసాయరంగంలో సుస్థిరమైన మార్పులు తీసుకురావచ్చని తెలిపారు.

జనానో ఎరువుల ప్రాముఖ్యతపై మార్కెట్ ఆఫీసర్ ప్రభాకర్ వివరణజ

మార్కెట్ ఆఫీసర్ ప్రభాకర్ మాట్లాడుతూ, నేటి వ్యవసాయరంగంలో నానో టెక్నాలజీ ఆధారిత ఎరువుల వినియోగం కీలకంగా మారిందని చెప్పారు. సాంప్రదాయ ఎరువుల వినియోగంతో పోలిస్తే, నానో ఎరువుల ప్రయోజనాలు ఎక్కువగా ఉన్నాయని వివరించారు.

**సాంప్రదాయ ఎరువులతో పోల్చిన నానో ఎరువుల ప్రయోజనాలు...:** సాధారణంగా 50 కిలోల ఎరువులలో కేవలం 10 కిలోల మేర మాత్రమే మొక్కలకు అందుతాయి. మిగతా 40 కిలోలు వృధాగా పోతాయి. అయితే, నానో ఎరువు ద్రావణంలో మొక్కలకు సరిపడా పోషకాలు అందుబాటులో ఉంటాయి. సాధారణ ఎరువులు భూమిలో కలిసిపోయి 30-40 రోజుల తర్వాత మొక్కలకు అందుతాయి, కానీ నానో ఎరువులు తక్షణమే మొక్కలకు అందుతాయి. దీని ద్వారా రైతుల ఆర్థిక భారం తగ్గడమే కాకుండా, పర్యావరణ పరిరక్షణ కూడా సాధ్యమవుతుంది.

**సమగ్ర వ్యవసాయ విధానాలతో రైతుల భవిష్యత్తు...:** రైతులు మట్టి పరీక్షలు నిర్వహించి, శాస్త్రీయ పద్ధతులను అనుసరించడం ద్వారా స్థిరమైన వ్యవసాయాన్ని సాధించవచ్చని నిపుణులు సూచించారు. నానో ఎరువులు, సమగ్ర సస్య రక్షణ విధానాలు మరియు నీటి యాజమాన్యం వంటి పద్ధతులను పాటించడం ద్వారా రైతుల ఆదాయం మెరుగుపడుతుందని తెలిపారు. రైతులు ఈ నూతన సాంకేతికతలను అవలంభించడం ద్వారా వ్యవసాయరంగంలో గొప్ప పురోగతి సాధించగలరని అందరూ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పిపిఎల్ కంపెనీ ప్రతినిధులు, శాస్త్రవేత్త డాక్టర్ సుధానంద్, మార్కెటింగ్ డెవలప్మెంట్ ఆఫీసర్ ఎస్ఎండి రఫీ, మార్కెటింగ్ ఆఫీసర్ ప్రభాకర్, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ ఎం.శృతి, జి.కే.ఎస్. కృష్ణారెడ్డి, డి.బి.టి.ఎస్. వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు. అధిక సంఖ్యలో రైతులు హాజరై ఈ సమాచారాన్ని వినిపించారు.

# వైసిపి రాష్ట్ర బీసీ సెల్ సంయుక్త కార్యదర్శిగా ఎంపికైన కొమరోలు జడ్పిటిసి సభ్యులు సారే వెంకట నాయుడు

నియమించిన వైసీపీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి.

వెంకట నాయుడును అభినందిస్తూ శుభాకాంక్షలు తెలియజేస్తున్న మండల ప్రజా ప్రతినిధులు ,వైసీపీ నేతలు ,కార్యకర్తలు.

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి, గిద్దలూరు నియోజకవర్గ వైసీపీ ఇన్చార్జి కుందూరు నాగార్జున రెడ్డి ,ఒంగోలు పార్లమెంటు వైసీపీ ఇన్చార్జి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తదితరులకు కృతజ్ఞతలు తెలిపిన వెంకటనాయుడు.



**కొమరోలు పెన్ పవర్ ఫిబ్రవరి 21**

వైసిపి రాష్ట్ర బీసీ సెల్ సంయుక్త కార్యదర్శిగా కొమరోలు జడ్పిటిసి సభ్యులు సారి వెంకట నాయుడు ను నియమించడం అభినందనీయం, హర్షనీయమని మండలంలోని వైసీపీ ప్రజా ప్రతినిధులు ,నేతలు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గిద్దలూరు నియోజకవర్గ వైసీపీ ఇన్చార్జి కుందూరు నాగార్జున రెడ్డి, ఒంగోలు పార్లమెంట్ వైసిపి ఇన్చార్జి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సిఫారసుల మేరకు వైసీపీ అధినేత రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కొమరోలు ఎంపిటిసి సభ్యులు సారే వెంకట నాయుడు ను వైసీపీ రాష్ట్ర బీసీ సెల్ జాయింట్ సెక్రెటరీగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఆ సందర్భాన్ని పురస్కరించుకొని కొమరోలు మండలంలోని వైసీపీ ఎంపీటీసీలు, సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు వెంకట నాయుడును అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. అంతేగాక వెంకట నాయుడు ను రాష్ట్ర బీసీ సెల్ జాయింట్ సెక్రటరీగా నియమించిన రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డికి, గిద్దలూరు నియోజకవర్గ వైసిపి ఇన్చార్జి కుందూరు నాగార్జున రెడ్డి కి ఒంగోలు పార్లమెంటు వైసిపి ఇన్చార్జి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి కొమరోలు మండల వైసీపీ నేతలు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు ధన్యవాదాలు తెలిపారు. కాగా తనను రాష్ట్ర బీసీ సెల్ జాయింట్ సెక్రటరీగా నియమించిన రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డికి, తనను నియమించుటకు సహకరించిన గిద్దలూరు నియోజకవర్గ వైసీపీ కన్వీనర్ కొందూరు నాగార్జున రెడ్డికి ఒంగోలు పార్లమెంటు వైసీపీ ఇన్చార్జి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి కొమరోలు జడ్పిటిసి సభ్యులు సారే వెంకట నాయుడు కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, అందరి సహకారంతో పార్టీ అభివృద్ధికి, బీసీ సంక్షేమానికి కృషి చేస్తానని వెంకట నాయుడు పేర్కొన్నారు.

# స్పందన విద్యా సంస్థలలో ప్రకాశం బాలోత్సవ విజేతల అభినందన సభ

ప్రకాశం బాలోత్సవ విజేతలను అభినందించిన

ఎమ్మెల్యే ముత్తుమల క్రిష్ణ కిషోర్ రెడ్డి.






**గిద్దలూరు పెన్ పవర్ ఫిబ్రవరి 21**

రాచర్ల మండల కేంద్రంలోని స్పందన విద్యా సంస్థల లో నిర్వహించిన ప్రకాశం బాలోత్సవ అభినందన సభకు గిద్దలూరు తెలుగుదేశంనాయకులు ముత్తుమల కృష్ణ కిషోర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రకాశం బాలోత్సవంలో జిల్లా స్థాయిలో విజేతలుగా నిలిచిన విద్యార్థినీ విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులలో అంతర్లీనంగా దాగి ఉన్నటువంటి ప్రతిభను వెలికి తీసేందుకు ఇలాంటి పోటీలు ఎంతగానో దోహదపడతాయన్నారు విద్యార్థులకు చదువుతోపాటు అన్ని రంగాలలో ముందుంచేందుకు నిరంతర కృషి చేస్తున్న స్పందన విద్యా సంస్థల యాజమాన్యాన్ని , ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను ఆయన కొనియాడారు. ప్రకాశం బాలోత్సవంలో ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులు గెలిచిన 62 మంది విద్యార్థులకు ప్రసంశపత్రాలలను మెమొంటోలు అందజేశారు. ఈ కార్యక్రమానికి జె వి వి రాష్ట్ర నాయకులు పి.స్వరూప రెడ్డి, రాచర్ల టిడిపి మండల అధ్యక్షుడు కే.యోగానంద్, జిల్లా ప్రధాన కార్యదర్శి జి.జీవనేశ్వర్ రెడ్డి, డి.కాశిరెడ్డి, పాఠశాల యాజమాన్యం, స్టాఫ్ , విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# విద్యతోపాటు విద్యార్థులు క్రమశిక్షణ ,సత్ప్రవర్తన అలవర్చుకోవాలి

**తల్లిదండ్రులు, గురువు లకు మంచి పేరు ప్రఖ్యాతలు సాధించే దిశగా ముందుకు సాగాలి.**

**కొమరోలు లోని ప్రగతి జూనియర్ కళాశాలలో నిర్వహించిన ఫేర్వెల్ పార్టీ లో వైద్యాధికారి చైతన్య దీపక్ తదితరులు సూచనలు సలహాలు.**






**కొమరోలు పెన్ పవర్ ఫిబ్రవరి 21**

విద్య, వినయం, క్రమశిక్షణ, సత్ప్రవర్తన తో విద్యార్థి జీవితం పరిపూర్ణమై ఉజ్వల భవిష్యత్తు కలుగుతుందని కొమరోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి చల్లగాలి చైతన్య దీపక్ పేర్కొన్నారు. కొమరోలులోని శ్రీ ప్రగతి జూనియర్ కళాశాలలో శుక్రవారం ఫేర్వెల్ పార్టీ నిర్వహించారు . ఇంటర్మీడియట్ కోర్సు పూర్తిచేసుకుని కళాశాలను వదిలి వెళుతున్న ద్వితీయ సంవత్సరం సంవత్సరం విద్యార్థులకు మొదటి సంవత్సరం విద్యార్థులు ఇచ్చిన వీడ్కోలు కార్యక్రమానికి ఆ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్వీ కృష్ణారెడ్డి అధ్యక్షత వహించగా, కొమరోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి చైతన్య దీపక్ ,అల్లినగరం మునగనూరి వెంకటసుబ్బయ్య అండ్ సన్స్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు దాసరి గురుస్వామి, శ్రీ ప్రగతి జూనియర్ కళాశాల డైరెక్టర్ కే సందీప్ రెడ్డి, విశ్రాంత హిందీ ఉపాధ్యాయులు, సీనియర్ జర్నలిస్ట్ మహబూబ్ వలి, తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఆ సందర్భంగా డాక్టర్ చైతన్య దీపక్ మాట్లాడుతూ, విద్యార్థులు విద్య తో పాటు వినయం, క్రమశిక్షణ, సత్ప్రవర్తన లాంటి మంచి గుణగణాలను అలవాటు చేసుకోవాలన్నారు. విద్యార్థులు ఎంతో కష్టపడి చదువుతున్నారని ,అయితే కొన్ని పరిస్థితుల ప్రభావం వలన వారిలో వ్యసనాలు ,చెడు అలవాట్లు, చెడు గుణాలు అలవాటు కావటం తో వారి జీవితం అధోగతి పాలవుతుందని అన్నారు. విద్యార్థులు కేవలం పరీక్షలు దగ్గర పడుతున్నప్పుడే కష్టపడి చదువుతున్నారని, దీనితో వారిలో మానసిక ఆందోళన పెరిగిపోతుందని ,అలా కాకుండా కళాశాలలో చేరినప్పటి నుంచి ఏ రోజు పాఠాలను ఆ రోజు నేర్చుకోగలిగితే పరీక్షలలో ఎలాంటి మానసిక ఆందోళన ఉండదని అన్నారు. ఇంటర్మీడియట్ కోర్సు దశ విద్యార్థులకు ఎంతో కీలకమైందని ,ఆ వయస్సులోనే విద్యార్థులు మంచి వైపు ,లేదా చెడు వైపు అడుగులు వేసే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు, తల్లిదండ్రులను, గురువులను గౌరవించడం, వారి ఆశయ సాధనకు కృషి చేయడం, దేవునిపై నమ్మకం ఉంచటం, కళాశాలకు మంచి పేరు ప్రఖ్యాతులు సాధించి పెట్టడం ఇవన్నీ కూడా విద్యార్థుల క్రమశిక్షణ, సత్ప్రవర్తనపై ఆధారపడి ఉంటుందని



ఆయన పేర్కొన్నారు .పరీక్షలకు వెళ్లే సమయంలో మొదట తల్లి తర్వాత తండ్రి ఆ తర్వాత గురువుల ఆశీర్వాదాలు తప్పనిసరిగా పొందాలని, అంతేగాక దేవుని ఆశీస్సులు పొందడం కూడా ఎంత అవసరమని పేర్కొన్నారు. విద్యార్థులు ఇంటర్మీడియట్ పరీక్షలను తృప్తిగా వ్రాసి కళాశాలకు, తల్లిదండ్రులకు, చదువులు చెప్పిన గురువులకు మంచి పేరు ప్రఖ్యాతలు సాధించి పెట్టాలని ఆయన విద్యార్థులను కోరారు. అల్లినగరం హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు దాసరి గురుస్వామి మాట్లాడుతూ, విద్యార్థులు 20 సంవత్సరాల పాటు కష్టపడి చదువుతూ మంచి ఫలితాలు సాధించగలిగితే, భవిష్యత్తులో వారు 80 సంవత్సరాల పాటు సుఖశాంతులు, ఆనంద ఉత్సవాలతో గడపవచ్చని అన్నారు. అంతేకాక తమ కుటుంబానికి ,తమను కన్న తల్లిదండ్రులకు సుఖ సంతోషాలు, ఆనందోత్సవాలను పంచవచ్చని పేర్కొన్నారు .కొమరోలులోని ప్రగతి జూనియర్ కళాశాలకు మంచి పేరు ప్రఖ్యాతులు ఉన్నాయని, జిల్లాలో ఉన్న ప్రైవేటు జూనియర్ కళాశాలలో కొమరోలు ప్రతి జూనియర్ కళాశాల టాప్ టెన్ లో ఒకటిగా ఉన్నదని అంటూ, కళాశాలను సమర్థవంతంగా నిర్వహిస్తూ విద్యార్థులకు విద్య తో పాటు మంచి గుణగణాలు అలవాడే విధంగా తీర్చిదిద్దుతున్న పాఠశాల యాజమాన్యం, అధ్యాపక బృందం అభినందనీయులని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి మంచి కళాశాలలో చేరి విద్యనభ్యసించడం విద్యార్థులు తమ అదృష్టంగా భావించాలని ఆయన పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎస్వీ కృష్ణారెడ్డి మాట్లాడుతూ రెండు సంవత్సరాల పాటు తమ కళాశాలలో చదువుతూ త్వరలో కళాశాలను వదిలి ద్వితీయ సంవత్సరం విద్యార్థులు వెళ్ళవలసి రావటం విద్యార్థులకు ఎంతో ఆవేదన గురి చేస్తుందని, తమకు కూడా ఎంతో బాధను కలిగిస్తుందని అన్నారు. అయితే విద్యార్థులు గొప్ప చదువుల కోసం, ఉజ్వల భవిష్యత్తు కోసం కళాశాల వదిలి వెళుతున్నారనే సంతృప్తి ,ఆనందం కూడా తమకు మిగులుతున్నదని అన్నారు. విద్యార్థులకు మంచి విద్యను అందించి వారిని మంచి సత్ప్రవర్తన విద్యార్థులుగా తీర్చిదిద్దాలనే ఆశయం, లక్ష్యంతోనే తనతో పాటు అధ్యాపకులు విద్యార్థులను అప్పుడప్పుడు మందలించి ఉంటారని, అంతేగాని విద్యార్థులపై ద్వేషంతో కాదని ఈ విషయాన్ని విద్యార్థులు అర్థం చేసుకోవాలన్నారు .తమ కళాశాలలో చదివిన విద్యార్థులు భవిష్యత్తులో గొప్ప స్థానంలో ఉన్నారంటే తమకు అంతకంటే ఆనందం మరొకటి ఉండదని అలాంటి వారిని చూసినప్పుడు గర్వపడే సంతోషపడేది మొదటగా గురువులేనని పేర్కొన్నారు. విద్యార్థులు తల్లిదండ్రుల ఆశయ సాధనకు కృషి చేస్తూ, వారిని గౌరవించడం ,విద్యార్థుల కర్తవ్యం అని అన్నారు .తల్లి స్థానం తండ్రి స్థానం గురువుల స్థానం ఎంత గొప్పదో విద్యార్థులు అర్థం చేసుకోవాలన్నారు .తల్లి ,తండ్రి తర్వాత గురువు స్థానం ఎంతో గొప్పదని అందువల్ల విద్యార్థులు వారి గొప్పతనాలను తెలుసుకుంటూ వారిని గౌరవించవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని అన్నారు. కళాశాల డైరెక్టర్ సందీప్ రెడ్డి మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులు ఎంతో క్రమశిక్షణ సత్ప్రవర్తన కలిగిన వారని, తాము వేసిన గట్టి పునాదులు వారి భవిష్యత్తుకు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. వచ్చే నెలలో నిర్వహించనున్న పరీక్షలలో విద్యార్థులు ఎలాంటి మానసిక ఆందోళన గురి కాకుండా అన్ని పరీక్షలను సంతృప్తిగా వ్రాసి మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని, కళాశాలకు ,అధ్యాపకులకు, తల్లిదండ్రులకు, గ్రామాలకు మంచి పేరు ప్రఖ్యాతులు సాధించిపెట్టే విధంగా ఉజ్వల భవిష్యత్తు ఏర్పాటు చేసుకోవాలని ఆయన ఆకాంక్షించారు .ఆ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు విద్యార్థులకు పలు సూచనలు సలహాలు చేస్తూ ఉపన్యసించారు. ముఖ్య అతిథులను సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలతో కళాశాల వాతావరణం ఆనందోత్సవాలతో, విద్యార్థుల కేరింతలతో నిండిపోయింది.

## పౌర సరఫరాల గోదాం లో పనిచేస్తున్న హమాలీ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలి!!!



**గిద్దలూరు పెన్ పవర్ ఫిబ్రవరి 21**

గిద్దలూరు సివిల్ సప్లై రైస్ గోడౌన్ దగ్గర సివిల్ సప్లై హమాలీ కార్మికులు శుక్రవారం నిరసన తెలియజేసి సమస్యలపై గిద్దలూరు రైస్ గోదాము డిటి వాసుదేవరావు కు పత్రం సమర్పించారు ఈ సందర్భంగా సివిల్ సప్లై హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు కె తిరుమలరావు పి శ్రీనివాసులు మాట్లాడుతూ పౌరసరఫరా సంస్థలో పనిచేస్తున్న హమాలీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. గత వైకాపా ప్రభుత్వ హయాంలో హమాలీ కూలి రేట్లు 25 రూపాయల నుండి 28 రూపాయలకు పెంచుతామని ఒప్పందం జరిగిందని నేటికీ కూలీ రేట్లు పెంచిన జీవో అమలు చేయలేదని ఆవేదన వ్యక్తంచేశారు. 2024 జనవరి నుండి పెంచిన హమాలీ కూలీరేట్లకు అరియర్స్ ఇవ్వాలన్నారు. సమస్య పరిష్కారం కాకపోతే పౌరసరపరా గొడవల్లో ఉన్న రేషన్ బియ్యం లోడింగ్ అన్లోడింగ్ చేయబోమనిపేర్కొన్నారు ఈ నిరసన కార్యక్రమంలో సివిల్ సప్లై హమాలీ యూనియన్ నాయకులు ఓబులేసు, ఎన్ వీరయ్య, ఎస్ పిచ్చి రెడ్డి, హమాలీ కార్మికులు పాల్గొన్నారు.

## శ్రీ నారాయణస్వామి మహాశివరాత్రి ఉత్సవాలు సందర్భంగా చండీ హోమం హోమం పూజ



**సి యస్ పురం, పెన్ పవర్, ఫిబ్రవరి 21**

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని ప్రముఖ పుణ్యక్షేత్రం మిట్టపాలెం శ్రీ నారాయణ స్వామి దేవస్థానం నందు 67వ సప్తహ్నిక వార్షిక బ్రహ్మోత్సవాలకు రెండవ రోజు చండీ హోమం , ప్రత్యేక పూజలు నిర్వహించారు చండీ హోమమునకు ఉభయ దాతలు కొమరోలు వాస్తవ్యులు శ్రీ తుమ్మలపెంట వెంకటరమణయ్య శ్రీమతి శివకుమారి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ముందుగా శ్రీ నారాయణ స్వామి దేవస్థానం వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని చిన్న ఆదినారాయణ, దేవస్థాన కార్యనిర్వాహణాధికారి గిరిరాజు నరసింహ బాబు ఆధ్వర్యంలో వేద పారాయణం, మహాలక్ష్మి, చండీ హోమం, లఘు పూర్ణహుతి కార్యక్రమంలో నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు తదుపరి ఆలయ అర్చకులు స్వామివారికి నైవేద్యం సమర్పించి భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో కొమ్మినేని వెంకట్రావు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొన్ని కొమరోలు మండలంలో చేపట్టిన ఉపాధి హామీ పథకం పనుల ఆడిట్ కొరకు నిర్వహించిన ప్రజావేదిక

***కార్యక్రమంలో పాల్గొన్న ప్రాజెక్ట్ డైరెక్టర్ జోసెఫ్ కుమార్ డి వివో ఝాన్సీ రాణి, గిద్దలూరు నియోజకవర్గ టిడిపి నాయకులు ముత్తుముల కృష్ణ కిషోర్ కొమరోలు మండల నాయకులు ముత్తుముల సంజీవరెడ్డి తదితరులు.***

***పంచాయతీల వారీగా నిర్వహించిన ఆడిట్.***




**కొమరోలు పెన్ పవర్ ఫిబ్రవరి 21**

కొమరోలు మండలంలో 2023 ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి 2024 మార్చి 31వ తేదీ వరకు చేపట్టిన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనులపై శుక్రవారం నిర్వహించిన ప్రజావేదిక కార్యక్రమంలో ఆడిట్ జరిగింది. ఆ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ప్రాజెక్ట్ డైరెక్టర్ జోసెఫ్ కుమార్, డీవీవో ఝాన్సీ రాణి ,అంబుడ్స్ మెన్ ,ఏపీ డి భాస్కర్, ఎస్సార్ పి టి వెంకటేశ్వరరావు, మండలాధ్యక్షురాలు కామూరి అమూల్య ,గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి సోదరులు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి ,ముత్తుముల సంజీవరెడ్డి, ఎంపీడీవో సయ్యద్ మస్తాన్ వలి, ఏపీఓ మహాలక్ష్మి దేవి తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు .ఆ కార్యక్రమానికి కొమరోలు మండల అధ్యక్షురాలు కామూరి అమూల్య అధ్యక్షత వహించి మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం వలన పేదలకు ఆర్థిక పరిపుష్టి కలుగుతున్నదని, వ్యవసాయ పనులు లేకపోవడం వలన కూలీలకు ఉపాధి కలుగుతున్నదని అన్నారు, అంతేకాక రైతులకు ఉపయోగకరమైన పనులు చేస్తున్నారని ,కొండ వాలులలో కాంటూర్ కందకాల త్రవ్వకాలతో భూగర్భ జలాల అభివృద్ధి అవుతున్నాయని పేర్కొన్నారు. అనంతరం గ్రామపంచాయతీలు వారిగా ఆడి నిర్వహించారు. కొమరోలు మండలానికి 2023 –24 ఆర్థిక సంవత్సరాలుగాను ఆరు కోట్ల 35 లక్షలు నిధులు మంజూరయ్యాయని వాటితో ఈజీఎస్ ద్వారా 855 పనులు, పంచాయతీరాజ్ శాఖ లో 28 నుంచి పనులు చేపట్టారని అన్నారు. వాటిల్లో పంచాయతీరాజ్ శాఖ సంబంధించి 28 పనులకు కోటి 78 లక్షలు ఖర్చు చేశారని ప్రాజెక్ట్ డైరెక్టర్ తెలిపారు. నిధులపై ఆడిట్ నిర్వహించినట్లుగా ఆయన తెలిపారు. అయితే దద్దవాడ, తాటిచెర్ల గ్రామపంచాయతీలలో జామా, మామిడి మొక్కలు నాటుకున్న రైతులు మొక్కలను దున్నుకోవడం జరిగిందని సామాజిక తనిఖీలో వెల్లడైందని బృందం తెలిపారు. దీనికి సంబంధించి విచారణ చేపట్టగా కార్యక్రమానికి హాజరైన రైతులు ఇచ్చిన సమాచారం మేరకు పండ్ల మొక్కలకు తెగులు రావడంతో వాటిని దున్ని వేయవలసి వచ్చిందని ,దాని ప్రత్యామ్నాయంగా మరో పంట సాగు చేసుకున్నీమని రైతులు తెలిపినట్లుగా ఆయన చెప్పారు. అలాగే పంచాయతీల వారీగా జరిగిన పనులకు సామాజిక బృందం అధికారులు నివేదికలు చదివి వినిపించారు ఆ కార్యక్రమంలో ఉపాధి హామీ పథకం డి ఆర్ పి లు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఈసీలు ,ఫీల్డ్ అసిస్టెంట్లు ,రైతులు, ఉపాధి హామీ పథకం కూలీలు పాల్గొన్నారు.

## వ్యవసాయంలో యాజమాన్య పద్ధతులు పాటించాలి

**పీసీపల్లి పెన్ పవర్ ఫిబ్రవరి 21**

రైతులు వ్యవసాయం లో యాజమాన్య పద్ధతులు పాటించాలని ఏడిఏ వెంకటరమణ అన్నారు. శుక్రవారం మండలంలోని పెద అలవలపాడు గ్రామ పంచాయతీ పరిధిలోని రేగడ గ్రామంలో పొలంబడి కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కనిగిరి ఏడిఏ వెంకటరమణ మరియు వ్యవసాధికారి కే ప్రకాష్ రావు పాల్గొన్నారు . ఈ సందర్భంగా ఏడిఏ వెంకటరమణ మాట్లాడుతూ యాజమాన్య పద్ధతులను అడిగి పండించిన పంట విత్తనాలను నమూనాలను సేకరించి ఆ నమూనాలను ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఆర్గానిక్ ప్రోడక్ట్ సర్టిఫికెట్ బెంగళూరులోని జెసి ద్యూస్ టెస్టింగ్ ల్యాబ్ కు విత్తనాలు నమూనాలను పంపించి పరీక్షలు నిర్వహించి అందులో రసాయన అవశేషాలను గుర్తిస్తామన్నారు. అందులో ఎలాంటి రసాయనాలు ఎరువులు పురుగుమందులు అవశేషాలు లేవని నిర్ధారణ అయిన తర్వాత మాత్రమే రైతులకు వారు పండించిన పంటకు ధ్రువీకరణ పంటగా నిర్ధారించి స్కోప్ సర్టిఫికెట్ గుర్తింపు ఇస్తామని చెప్పారు . తద్వారా అధిక పంటలు దిగుబడి మంచి ధరకు అమ్ముకోవచ్చని రైతులకు తెలియజేశారు. ఏఓ మాట్లాడుతూ కే ప్రకాష్ రావు ఈ కార్యక్రమం ద్వారా రైతులకు మేలైన వ్యవసాయ యాజమాన్య పద్ధతులు ఎప్పటికప్పుడు సూచనలు అందిస్తామని తద్వారా నాణ్యమైన విత్తనాలు అధిక దిగుబడులు







పొందారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ పుల్లయ్య, వీఐఏ శ్రావణి మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## శీలంవారిపల్లి గ్రామములో నూతనముగా నిర్మించిన శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయం

*విగ్రహ ప్రతిష్ట మహోత్సవ గోడ పత్రిక ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే ఉగ్ర.*



**సి యస్ పురం, పెన్ పవర్, ఫిబ్రవరి 21**

సి యస్ పురం మండలంలోని శీలంవారిపల్లి గ్రామంలో రిటైర్డ్ స్పెషల్ కలెక్టర్ పిడుగు బాబురావు ఆహ్వానం మేరకు కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పర్యటించారు ఈ సందర్భంగా నూతనముగా నిర్మించిన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం నుండి ఆర్ అండ్ బి రోడ్డు వరకు సిమెంటు రోడ్డు కు శంకుస్థాపన చేశారు తదుపరి శీలంవారిపల్లి గ్రామములో నూతనముగా నిర్మించిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో మార్చి 6 నుంచి 9 వరకు జరగనున్న గరుడ, విమాన కలస రాజగోపాల ప్రతిష్ట, మహా కుంభాభిషేకం , విగ్రహ ప్రతిష్ట కార్యక్రమము లకు సంబంధించిన గోడ పత్రికను ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో రిటైర్డ్ స్పెషల్ కలెక్టర్ పిడుగు బాబురావు, తెలుగుదేశం పార్టీ నాయకులు బొబ్బూరి రమేష్, సిఎస్పురం ఉపసర్పంచ్ పాములపాటి నరసయ్య, నాగిశెట్టి చిన్న మాలకొండయ్య, బత్తుల వెంకటాద్రి, చెరుకుపల్లి



వెంకటరెడ్డి, సుంకరి కృష్ణయ్య, ఆలా తిరుపతయ్య, అమడసాని బాల కేశవరెడ్డి, ధన పార్టీ మోహన్ రెడ్డి, షేక్ రజ్జాబ్ బాషా, కొట్టే నాగప్రసాద్, పాలపర్తి నారాయణరావు, సోమిశెట్టి వెంకటేశ్వర్లు, కోనంగి వెంకట కొండయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జనన వివరాలను పోర్టల్‌లో నమోదు చేయాలి

**– వైద్య ఆరోగ్య శాఖ ఉప సంచాలకులు శ్రీనివాసులు రెడ్డి**

**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు,పెన్ పవర్ ఫిబ్రవరి 21**

జననం సంభవించిన వెంటనే ప్రైవేట్ ఆసుపత్రులలో డిశ్చార్ సమయంలోనే తల్లిదండ్రులకు జనన ధ్రువీకరణ పత్రం విధిగా ఇవ్వాలని, అదేవిధంగా జనన వివరాలను పోర్టల్ లో నమోదు చేయాలని వైద్య ఆరోగ్య శాఖ ఉప సంచాలకులు శ్రీనివాసులు రెడ్డి ఆదేశించారు. శుక్ర వారం ఆయన జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భముగా వారు ఒంగోలు మునిసిపల్ కార్పోరేషన్ సర్వజన ఆసుపత్రి ప్రవేట్ ఆసుపత్రులలో జరుగుతున్న జనన, మరణముల నమోదు వివరాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఉప సంచాలకులు మాట్లాడుతూ ఆసుపత్రులలో సాధారణ ప్రసవాలను ప్రోత్సహించి సిజేరియన్ ప్రసవాలను అత్యవసరమైతేనే చేయాలని ఆదేశించారు. ప్రసవములకు సంబంధించిన అన్ని రికార్డ్స్ మరియు రిజిస్టర్స్ ను ఎప్పటికి అప్పుడు తగు సమాచారంతో పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ టి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రకాశం జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో నెలకు కనీసం 10 ప్రసవములు చేయాలని అందుకు అవసరమైన మందులు, పరికరములుసిద్ధంగా ఉంచుకొనవలసినదింగా వైద్యాధికారులను ఆదేశించినట్లుగా తెలిపారు. ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలలో జరిగిన ప్రసవాలను వెంటనే యన్.టి.ఆర్ వైద్య సేవ పోర్టల్ నందు నమోదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రములో గణాంకాల అధికారి ప్రసాద్, మాస్ మీడియా అధికారి డి. శ్రీనివాసులు, డేటా మేనేజర్ ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.



# పవన్ పై ఉండవల్లి కొత్త ప్రేమ



**రాజమండ్రి, ఫిబ్రవరి 21, పెన్ పవర్:** మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ రాజకీయ సన్యాసం చేశారు. 2014 లో రాష్ట్ర విభజన జరిగిన తర్వాత ఆయన రాజకీయాలకు దూరంగా ఉంటానని ప్రకటించారు. అయితే ఆయన మాత్రం రాజకీయంగా దూరమయినా రాజకీయ సూచనలు చేయడం మాత్రం ఆపుకోలేకపోతున్నారు. జగన్ అధికారంలో ఉన్నప్పుడు కూడా తరచూ మీడియా సమావేశాల్లో పాల్గొనేవారు. ప్రధానంగా పోలవరం ప్రాజెక్టు నిర్మాణంతో పాటు రాష్ట్ర విభజన హామీలు, మార్గదర్శి చిట్ ఫండ్ సంస్థ ఇలా అనేక అంశాలపై మీడియా సమావేశాలు పెట్టి మాట్లాడేవారు. తెలుగుదేశం కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆయన పెద్దగా మాట్లాడటం లేదు. అధికారంలోకి వచ్చి తక్కువ రోజులే కావడంతో పెద్దగా స్పందించడం లేదన్నది ఆయన సన్నిహితుల వాదన,2004 నుంచి వైఎస్ రాజశేఖర్ రెడ్డి జీవించి ఉన్నంత వరకూ ఉండవల్లి అరుణ్ కుమార్ ఒకవెలుగు వెలిగారు. రెండుసార్లు రాజమండ్రి పార్లమెంటు సభ్యుడిగా గెలిచారు. వైఎస్ ఆయన సలహాలు స్వీకరించేవారు. వైఎస్ ఆత్మ కేవీపీ రామచంద్రరావు కూడా ఉండవల్లితో చర్చించి ముఖ్యమైన నిర్ణయాలను వైఎస్ కు చేరవేసేవారు. ఉండవల్లి అరుణ్ కుమార్ సలహాలు తీసుకుంటున్నారంటే అందుకు కారణం ఆయన న్యాయవాది కూడా అవ్వడం కారణం. జక్కంపూడి రామ్మోహన్ రావు సాన్నిహిత్యంతో రాజకీయ రంగంలోకి కాలుమోపిన ఉండవల్లి అరుణ్ కుమార్ తర్వాత కాంగ్రెస్ లో కీలకంగా మారారు. అలాంటి ఉండవల్లి అరుణ్ కుమార్. వైఎస్ తనయుడు వైఎస్ జగన్ కూడా ఆయనను సంప్రదించలేదు. జగన్ మైండ్ సెట్ వేరు. ఇక చంద్రబాబుకు ఉండవల్లి అరుణ్ కుమార్ కు మధ్య వైరుధ్యాలున్నాయి. అందుకే ఆయన ఈ మధ్య కాలంలో పవన్ కల్యాణ్ ను ప్రశంసించడం మొదలు పెట్టారంటున్నారు. ఆంధ్రప్రదేశ్‌కు పవన్ కల్యాణ్ ఆశాజ్యోతి అంటూ కీర్తించారు. ప్రస్తుతం ఉన్న రాజకీయ నేతల్లో పవన్ కల్యాణ్ చాలా డిఫరెంట్ నాయకుడని ఉండవల్లి అన్నారంటే దువ్వుతున్నట్లే కనిపిస్తుంది. ఉన్నది ఉన్నట్టు మాట్లాడితే రాజకీయాల్లో మనలేమన్న విషయం పవన్ కల్యాణ్ కు తెలుసునని, కానీ, పవన్ కల్యాణ్ ఉన్నది ఉన్నట్టు మాట్లాడి అందరినీ మెప్పిస్తున్నారని ఉండవల్లి అన్నారంటే అందులో లోతైన అర్థముందని చెబుతున్నారు. ఉండవల్లి అరుణ్ కుమార్ కు బీజేపీ అంటే పడదు. బీజేపీ పొత్తుతో పవన్ ఉన్నారు. అయినా సనాతన ధర్మం అంటూ కాషాయవస్త్రాలు నిరంతరం ధరించే పవన్ కల్యాణ్ ను ప్రశంసిస్తున్నారంటే ఏదో పరమార్థం ఉండి ఉంటుందన్నది అనుకోక తప్పదు. అయితే ఉండవల్లి అరుణ్ కుమార్ రాజకీయాల్లోకి తాను రానని చెబుతున్నారు. అంత అవసరం కూడా తనకు లేదంటున్నారు. అంతవరకూ బాగానే ఉంది. రాష్ట్ర ప్రయోజనాల కోసం మాత్రమే ఉండవల్లి మాట్లాడుతుంటారని చెబుతున్నారు. వినే నేత పవన్ కల్యాణ్ ఒక్కడే కావడంతో ఆయనతో తన మనసులో మాట చెప్పుకోవడానికే ఉండవల్లి ఈ రకమైన కామెంట్స్ చేసినట్లు అర్థమవుతుందన్నారు. మొత్తం మీద పవన్ అయినా తన హితోక్తులు వినకబోతారా? అన్న ఆశతోనే ఆయన ఈ వ్యాఖ్యలు చేసినట్లు కనపడుతుంది.

నాగేశ్వర రావు
(నగేష్ బూర్తి), సీనియర్ జర్నలిస్టు
7702262666

# ఇక ఫుల్ టైమ్ పాలిటిక్సేనా



**విజయవాడ ఫిబ్రవరి 21, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పూర్తి స్థాయి రాజకీయాలకే పరిమితమయ్యేటట్లే కనిపిస్తుంది. ఆయన ఇకపై సినిమాలు చేయడానికి సిద్ధంగా లేరన్న వార్తలు ఆయన ఫ్యాన్స్ ను ఆశ్చర్యానికి గురిచేస్తున్నాయి. ఇప్పటి వరకూ ఒప్పందం చేసుకున్న సినిమాలను ఎలాగోలా పూర్తి చేసి పూర్తి స్థాయి రాజకీయాలు చేయాలని నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది. ఆయన రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత ఆరోగ్యం కూడా ఇబ్బంది పెడుతుంది. సరైన సమయంలో తిండి లేకపోవడం, నిద్రలేమి వంటి వాటితో తరచూ అనారోగ్యానికి గురవుతున్నారు. కానీ కసితో రాజకీయాలకు వచ్చిన పవన్ కల్యాణ్ దానినే ప్రధానంగా ఎంచుకోవవాలని నిర్ణయించుకున్నారు. రెండు పడవల మీద కాలు మోపేకంటే ఒకదానిలో ఉండి లక్ష్యాన్ని చేరడం కోసం ఆయన ఈ నిర్ణయం తీసుకున్నట్లు సన్నిహితులు చెబుతున్నారు. ఎందుకంటే ఇటీవల ఒక దర్శకుడు పవన్ కల్యాణ్ తో సమావేశమై కథ వినిపించడానికి సిద్ధమవ్వగా అందుకు పవన్ సున్నితంగా తిరస్కరించినట్లు టాలీవుడ్ వర్గాలు చెబుతున్నాయి. తాను ఇకపై సినిమాలు చేయదలచుకోలేదని, ప్రస్తుతం తాను ఉప ముఖ్యమంత్రిగా ఉన్నానని, ప్రజల సమస్యలను పరిష్కరించడానికే ఎక్కువ సమయం వెచ్చించాల్సి ఉన్నందున సినిమాలకు ఇకపై సంతకం చేయనని చెప్పినట్లు తెలిసింది. పవన్ సన్నిహితుడు త్రివిక్రమ్ కూడా ఈ విషయాన్ని తన సన్నిహితుల వద్ద చెప్పడంతో ఇందులో నిజముందని అనుకోవాల్సి ఉంది. ప్రస్తుతం ఉప ముఖ్యమంత్రిగా ఉన్నప్పటికీ ఏపీ ప్రజలు తనపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారని, తాను రాజకీయాల్లో ఎదిగి తిరిగి ఓడి వెనుదిరగడానికి పవన్ ఇష్టపడటం లేదు. జనసేన పార్టీ పెట్టినప్పుడే తాను ఇరవై ఐదేళ్లు రాజకీయాలు చేయడానికి సిద్ధంగా ఉన్నానని ప్రకటించారు పవన్ కల్యాణ్. అనుకున్నట్లుగానే పదో ఏడాది ఆయన ఉప ముఖ్యమంత్రి పదవిని చేపట్టారు. అయితే తాను అనుకున్న పనులన్నీ పూర్తి చేయలేకపోతున్నారు. ఎన్నికల సందర్భంగా తాను ఇచ్చిన హామీలతో పాటు కొన్ని కీలక, సున్నిత అంశాలను కూడా పరిష్కరించడానికి ఆయన సతమతమవుతున్నారు. రాష్ట్ర ఖజానాలో నిధులు లేకపోవడంతో ప్రభుత్వంపై కూడా ఆయన వత్తిడి తేలేకపోతున్నారు.. ప్రధానంగా యువతకు తాను ఇచ్చిన హామీలను నెరవేర్చలేకపోతున్నాననే బాధ అయనలో కనపడుతుందంటున్నారు. ముఖ్యంగా ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు వారికి పది లక్షల రూపాయల వరకూ రుణం మంజూరు చేసేదానిపైనా కూడా ఎలాంటి చర్యలు చేపట్టలేకపోతున్నారు. దీంతో అధికారులతో నిరంతరం చర్చలు జరుపుతుండటం, భోజనం చేసే సమయం కూడా లేకపోవడంతో ఆయన అనారోగ్యం పాలవుతున్నారు. జ్వరం, స్పాండిలైటిస్ తో బాధపడుతూ ఆయన ఇటీవల పుష్కర స్నానానికి వెళ్లిన ఫొటోలతో పవన్ బాడీ షేమింగ్ కూడా సోషల్ మీడియాలో గురయ్యారు. దీంతో? ఆయన పూర్తిగా సినిమాలకు స్వస్తి చెప్పాలన్న నిర్ణయానికి వచ్చినట్లు చెబుతున్నారు. నిజంగా ఇది పవన్ కల్యాణ్ ఫ్యాన్స్ కు బ్యాడ్ న్యూస్.

నాగేశ్వర రావు
(నగేష్ బూర్తి), సీనియర్ జర్నలిస్టు
7702262666

# వైసీపీకి సేనాని సెగ...
# పవన్ పై కామెంట్స్ కు దూరం

**విజయవాడ, ఫిబ్రవరి 21, పెన్ పవర్:**
ఎన్నికల్లో అంత ఘోరంగా ఓడడానికి కారణాలేంటని విశ్లేషించుకుంటున్న టైమ్‌లో ఆ ఒక్కడి జోలికి వెళ్లకుంటే బాగుండేదని..నేతల తమ మనోగతం బయటపెట్టారట. పవన్‌ను పర్సనల్‌గా అటాక్ చేయడం వల్లే కాపులు తమకు దూరమయ్యారని భావిస్తున్నారట వైసీపీ నేతలు. సేనానిని విమర్శించడం వల్ల యూత్ ఓట్లు కూడా తమకు పోలరైజ్ కాలేదని అనుకుంటున్నారట. పలువురు నేతల సూచనల ప్రభావమో..లేక వైసీపీ అధినేతే వాస్తవాలను గమనించారో తెలియదు కానీ..సేనాని జోలికి మాత్రం వెళ్లడం లేదంటున్నారు.అసెంబ్లీ ఎన్నికలకు ముందు పవన్ లక్ష్యంగా మాటల తూటాలు పేల్చేవారు వైసీపీ నేతలు. జగన్‌తో సహా ఆయన మౌత్ పీస్‌లుగా ఉన్న నేతలంతా..సేనానిని గట్టిగా అటాక్ చేసేవారు. పవన్ రెండు పెళ్లిళ్లు చేసుకున్నారని..చంద్రబాబుకు దత్తపుత్రుడని విమర్శించేవారు. అలా పవన్‌ను ఒంటరిని చేయడం లేదా పవన్ రాజకీయ ఎత్తుగడలను చిత్తు చేస్తే చాలు తనదే అధికారమనే భావనలో ఉండేవారట వైసీపీ లీడర్లు.అందుకే అప్పుడు ఎక్కడికి వెళ్లినా పవన్‌పై పర్సనల్ అటాకింగ్ చేసేవారని అంటున్నారు. వైసీపీ సోషల్ మీడియాలో కూడా జనసేనానినే టార్గెట్ చేసేవారు. అయితే ఎన్నికల ఫలితాల తర్వాత సేనాని సెగ ఏంటో తెలిసి వచ్చిందంటున్నారు. పవన్‌పై ఎక్కుపెట్టిన బాణాలు మిస్ ఫైర్ అయ్యాయనే అభిప్రాయానికి వచ్చారట.అందుకే ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరిస్తున్న డిప్యూటీ సీఎం పవన్‌పై విమర్శలు తగ్గించి, సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్‌నే టార్గెట్ చేస్తున్నారని పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. గతంలో పవన్‌ను ఎక్కువగా టార్గెట్ చేయడం వల్లే తమకు తీవ్ర నష్టం జరిగిందని పార్టీ వర్గాల్లో చర్చ నడుస్తుందట. ఆ కారణంగానే జగన్ తన స్వరాన్ని సవరించారన్న టాక్ వినిపిస్తోంది.పవన్, చంద్రబాబును విడదీసి పాలిటిక్స్ ప్లే చేయాలనుకున్నారట. కానీ వైసీపీ ఎత్తులు తలకిందులు అవ్వడమే కాకుండా పవన్, చంద్రబాబు మధ్య బంధం మరింత బలపడింది. పవన్ ఒంటరిగా పోటీ చేస్తే ఓట్లు చీలి తాను మళ్లీ అధికారంలోకి వస్తామని జగన్ అండ్ కో స్కెచ్ అనుకునేవారట. అందుకే చంద్రబాబు కన్నా ఎక్కువగా పవన్ వెంట పడేవారట.కానీ జగన్ అంచనాకు భిన్నంగా ఆ ఇద్దరూ ఒక్కటవ్వడంతో అధికారం వైసీపీ చేతుల నుంచి జారిపోయిందంటున్నారు. ఎన్నికల తర్వాత కార్యకర్తలు, పలువురు నేతలతో పలుమార్లు మాట్లాడిన జగన్..పవన్ విషయంలో విమర్శల డోస్ ఎక్కువైందన్న విషయాన్ని గ్రహించారట. అందుకే ఇప్పుడు ఆయన జోలికి వెళ్లకుండా సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్‌ను మాత్రమే టార్గెట్ చేస్తున్నారని అంటున్నారు.మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీతో ములాఖత్ అయ్యేందుకు విజయవాడ సబ్‌జైలుకు వెళ్లిన జగన్..మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు, లోకేశ్‌పైనే తీవ్ర విమర్శలు చేశారు. అరగంటసేపు మీడియాతో మాట్లాడిన జగన్ కూటమి ప్రభుత్వంలో అత్యంత కీలకంగా పనిచేస్తున్న డిప్యూటీ సీఎం పవన్‌ను ఒక్కమాట కూడా ఆడలేదు. ప్రభుత్వం అరెస్టులు చేస్తుంటే పవన్ ఏం చేస్తున్నారన్న ప్రశ్న కూడా వేయలేదన్న చర్చ జరుగుతోంది. ఇది జగన్‌లో మారిన వైఖరికి ఎగ్జాంమ్‌పుల్ అని వైసీపీ వర్గాలు చెబుతున్నాయి.డిప్యూటీ సీఎం హోదాలో పవన్ మాట్లాడిన తర్వాతే వైసీపీ సోషల్ మీడియా అరెస్టులు జరిగాయని, పవన్‌ను రెచ్చగొడితే రాజకీయంగా జరిగే లాభం కన్నా, నష్టమే ఎక్కువగా ఉంటోందని వైసీపీ నేతలు అభిప్రాయపడుతున్నారు. అందుకే తమ అధినేతకు చెప్పి..పవన్ విషయంలో సాఫ్ట్‌గా మాట్లాడాలని..అవసరమతే ఆయన ప్రస్తావన తేకపోవడమే బెటరని సూచించినట్లు తెలుస్తోంది. తమ సూచనతో జగన్ రూట్ మార్చారని పలువురు వైసీపీ లీడర్లు గుసగుసలు పెట్టుకుంటున్నారు.జగన్ మద్దతుదారులుగా ఉన్నవారు కూడా పవన్‌కు అనుకూలంగా జపం చేస్తున్నారు. రేపోమాపో వైసీపీలో చేరబోతున్నారంటున్న మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్‌కుమార్ అయితే ఏపీకి ఆశాకిరణం పవన్ ఒక్కడేనని ఆకాశానికి ఎత్తుతున్నారు. కేంద్రం నుంచి ఏపీకి ఏది సాధించాలన్న పవన్‌తోనే సాధ్యం అవుతదని చెప్పుకొచ్చారు. ఇక మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి అయితే ఎన్నికల ఫలితాల తర్వాత పవన్‌ను తక్కువ అంచనా వేశామని ఒప్పుకున్నారు.యూత్‌లో పవన్‌కు ఉన్న క్రేజ్..కూటమి బంపర్ విక్టరీకి ఉపయోగపడిందని కూడా చెప్పేశారు. లాస్ట్‌కు వైసీపీని వీడిన విజయసాయిరెడ్డి కూడా పవన్ పట్ల సాఫ్ట్ వాయిస్ వినిపించారు. ఇలా వైసీపీ అధినేత సన్నిహితులుగా ఉన్నవారంతా పవన్‌ను పొగుడుతున్నారు. జగన్ మాత్రం పవన్ పేరెత్తకుండా జాగ్రత్త పడుతున్నారు. దీంతో సేనాని సెగ వైసీపీకి గట్టిగానే తాకిందన్న చర్చ జరుగుతోంది.

నాగేశ్వర రావు
(నగేష్ బూర్తి), సీనియర్ జర్నలిస్టు
7702262666

## ఈ చెట్టు 33 లక్షలట...

**రాజమండ్రి, ఫిబ్రవరి 21, పెన్ పవర్:** దేశ విదేశాలకు చెందిన విభిన్న మొక్కలతో కనువిందు చేసే కడియం నర్సరీలో ఏదో ఓ ప్రత్యేకత కనిపిస్తూనే ఉంటుంది.. అందుకే భారత కుబేరుడు ముఖేష్ అంబానీ అంతటి వాడే నేరుగా తన వారిని కడియం పంపించి తాను గుజరాత్‌లో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన పార్కులో ఇక్కడి నుంచే లక్షల రూపాయలు వెచ్చించి మొక్కలను తీసుకెళ్లారు... ఒకప్పుడు దేశీయ జాతులకు చెందిన మొక్కలను అభివృద్ధి చేసే పద్ధతి నుంచి మరికొన్నాళ్లకు విదేశీజాతుల మొక్కలను కడయం నర్సరీల్లోనే అభివృద్ధి చేసే స్థాయికి చేరుకున్నారు ఇక్కడి రైతులు. విభిన్నంగా ఆలోచించి ఏకంగా విదేశాల్లో వందేళ్ల వయసున్న మొక్కలను ప్రత్యేక కంటైనర్ల ద్వారా ఇక్కడికి రప్పించి అంతర్జాతీయ స్థాయి నర్సరీ మార్కెట్‌తో పోటీపడుతున్నారు.. ఇదిలా ఉంటే కడియం నర్సరీలో ఇప్పుడు ఓ అరుదైన ఏళ్లనాటి చెట్టు అందరినీ ప్రత్యేకంగా ఆకర్షిస్తోంది.. ఎన్నో వెరైటీ బోన్సాయ్ మొక్కలను అభివృద్ధి చేసి నర్సరీల నిండానింపిన అనుభవం ఉన్న కడియం నర్సరీ రైతులు తాజాగా తీసుకువచ్చిన భారీ ఆకారంగల బోన్సాయ్ చెట్లతో వృక్ష ప్రేమికులను అమితంగా ఆకర్షిస్తున్నారు.

తూర్పుగోదావరి జిల్లాలోని కడియంలో శ్రీ శివాంజనేయ నర్సరీ రైతు మల్లు పోలరాజు మూడు రోజుల క్రితం విదేశాల నుంచి వీటిని తీసుకొచ్చిన చెట్లు ఇప్పుడు అందరినీ ప్రత్యేకంగా ఆకర్షిస్తోంది.. భారీ ఆకారంలో కలసాన్ని పోలి ఉన్న ఈ భారీ వృక్షాలు అందర్నీ అబ్బుర పరుస్తున్నాయి. ఈ చెట్టును "సిల్క్ ఫ్లోస్ ట్రీ అని పిలిచే దీని శాస్త్రీయ నామం. వీటిని ప్రత్యేక కంటైనర్ ఉంచి 75 రోజుల క్రితం షిప్ లో వేస్తే చెన్నై నుంచి ఇక్కడికి తీసుకువచ్చారు. దక్షిణ అమెరికా దేశంలో విరివిగా ఉండే ఈ మొక్కలను స్పెయిన్, థాయిలాండ్ వంటి దేశాల్లో విక్రయాలు చేపడుతున్నారు. పెద్దపెద్ద పార్కులు, హోటల్స్, ధనవంతుల గార్డెన్స్ లోనూ వీటిని ప్రత్యేక ఆకర్షణ కోసం పెంచుకుంటుంటారని నర్సరీ యజమాని తెలిపారు. ఈ చెట్టు వయసు వంద నుంచి నూట ఇరవై ఏళ్లు ఉంటుందని చెప్పారు.. కడియం నర్సరీలో ఉన్న ఈ చెట్లు ఇటీవలే హైదరాబాద్‌లోని చిలుకూరు సమీపంలో నిర్మించిన ఎక్స్‌పీరియం లో ఉన్నాయట.. సాధారణంగా బోన్సాయ్ మొక్కలు అంటేనే చాలా ఖరీదైనవిగా చెబుతుంటారు. ఇంత ఖరీదు ఎందుకు అంటే ఏళ్ల తరబడి వీటిని ఓ ప్రత్యేక రూపంలోకి మల్లించేందుకు చాలా ప్రయాస పడుతుంటారు. అంతేకాకుండా కొన్ని ప్రత్యేక వాతావరణంలో కూడా వీటిని కాపాడుకోవాల్సి ఉంటుంది.. కావాల్సిన ఆకృతిలోకి మళిచేందుకు చాలా కష్టపడాల్సి వస్తుంది.. అయితే ఇప్పుడు కడియం నర్సరీలో దర్శనమిస్తున్న ఈ అరుదైన వృక్షం సొంతం చేసుకోవాలంటే మాత్రం కళ్లు బైర్లు కమ్మాల్సిందే.. ఈ అరుదైన చెట్లు విషయానికి వస్తే ఒక్కొక్కటి రూ.35 నుంచి 40 లక్షలు ఉంటాయి.కాగా, నర్సరీలో ఉన్న ఈ చెట్టు ధర రూ.33 లక్షలు అని నర్సరీ యజమాని తెలిపారు. ప్రస్తుతం మోడులుగా కనిపిస్తున్న వీటికి చిన్నచిన్న కొమ్మలు వచ్చి రంగురంగుల పువ్వులు పూస్తాయి. అప్పుడు మరింత శోభాయమానంగా నీ మొక్కలు సందర్శకులను అలరిస్తాయి. ప్రపంచ నర్సరీ రంగంలో ఏమాత్రం తీసి పోమని చాటి చెప్పడానికే వీటిని ఇక్కడకు తీసుకొచ్చినట్లు నర్సరీ రైతు మల్లు పోలరాజు తెలిపారు.

నాగేశ్వర రావు
(నగేష్ బూర్తి), సీనియర్ జర్నలిస్టు
7702262666

## లేని పోని ప్రయత్నాల్లో టీడీపీ

**కాకినాడ, ఫిబ్రవరి 21, పెన్ పవర్:** అధికారం అనేది ఒక మత్తు లాంటిది. అందులోనూ రాజకీయాల్లో ఒక్కసారి ఆ మత్తు తలకెక్కితే ఎలాంటి పనైనా చేయిస్తుంది అంటారు తలపండిన పొలిటీషియన్లు. ఇప్పుడు తుని మున్సిపల్ వైస్ ఛైర్మన్ గొడవలు ఎన్నిక విషయంలో కూటమి అదే తప్పు చేస్తుందా అన్న అభిప్రాయం చాలా మందిలో కలుగుతుంది.తుని మున్సిపాలిటీలో 30 వార్డులు ఉన్నాయి. వాటిలో ఒక సభ్యుడు మృతి చెందగా ఇంకా 29 కౌన్సిలర్లు ఉంటే అవన్నీ వైసీపీకి చెందినవే. వారిలో ఇటీవల 10 మంది టీడీపీలోకి జంప్ చేశారు. మిగిలిన వారిలో 18 మందిని మున్సిపల్ చైర్మన్ సుధారాణితో సహా క్యాంపులో ఉంచారు వైసీపీ నేతలు. లేకుంటే వారిని అధికార పార్టీ తమ వైపు లాగేస్తారనేది వారి భయం. తిరుపతిలో జరిగింది అదే. ఇప్పుడు అదే వ్యూహంతో పదేపదే తుని మున్సిపల్ వైస్ చైర్మన్ ఎన్నిక వాయిదా పడుతూ వస్తోంది. తాజాగా నాలుగోసారి కూడా అదే జరిగింది. ఎన్నిక జరపాలంటే కనీసం 14 మంది కౌన్సిలర్లు హాజరు కావాల్సి ఉంటుంది. కానీ ఆసంఖ్య ఎప్పుడు 10 దాటడం లేదు. వారు కూడా వైసీపీ నుంచి టిడిపిలోకి జంపు చేసిన వారే. మరోవైపు తమకు అన్యాయం జరుగుతుందంటూ వైసిపి కీలక నేతలైన ద్వారపూడి చంద్రశేఖర్ రెడ్డి, కన్నబాబు, దాడిశెట్టి రాజా, ముద్రగడ పద్మ నాభం లాంటివారు పిలుపునిచ్చిన చలో తుని కూడా ఆగిపోయింది. దీంతో తుని పరిసర ప్రాంతాల్లో మంగళవారం అంతా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ప్రస్తుతం జనాల్లో ఇదే టాపిక్ పై చర్చ మొదలైంది. ఆల్మోస్ట్ రాష్ట్రంలో ఏకపక్షంగా అధికారంలో ఉంది కూటమి. మరో ఒకటి రెండేళ్లలో మున్సిపాలిటీలు వాళ్ళ వశం అయ్యే అవకాశాలు ఉన్నాయి. ఈ మాత్రం దానికి అనవసరమైన ఇగోలకి టిడిపి వెళ్తుందా అన్న చర్చే సోషల్ మీడియాలో ఎక్కువగా జరుగుతోంది. ఈ నెపాన్ని తునిలో దశాబ్దాలపాటు తిరుగులేని నాయకుడిగా వెలుగొందిన యనమల రామకృష్ణుడుపై పెడుతున్నారు. 2024 ఎన్నికల ప్రచారాన్ని గుర్తు చేసుకుంటే వైసీపీ అధినేత నాటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన స్లోగన్ కళ్ళ ముందు కదలాడుతుంది. "వైనాట్ 175" అంటూ చేసిన హడావుడి మామూలుది కాదు. అసెంబ్లీలోని మొత్తం సీట్లు తమకే రావాలన్నది ఆయన స్లోగన్. అంటే అసలు సభలో ప్రతిపక్షమే ఉండొద్దా అని అప్పట్లోనే విమర్శలు వెల్లువెత్తాయ్. దాన్ని అహంకారంగా ప్రచారం చేసిన అప్పటి ప్రత్యర్థులు ఇప్పుడు తాము కూడా అదే బాటలో ఉండడాన్ని ప్రజాస్వామ్యవాదులు తప్పు పడుతున్నారు. రాజకీయాల్లో అనవసరమైన ఇగోలతో వివాదాలు సృష్టించడం వల్ల అవతల పార్టీకి ప్రజల్లో సానుభూతి పెరిగే అవకాశం ఉంటుందనేది ఎనలిస్ట్‌ల అభిప్రాయం. దానికి గడచిన ఎన్నికల ఫలితాలే ఉదాహరణ అని వారు అంటున్నారు.

నాగేశ్వర రావు
(నగేష్ బూర్తి), సీనియర్ జర్నలిస్టు
7702262666

## 55 మంది డాక్టర్ల తొలగింపు

**విజయవాడ, ఫిబ్రవరి 21, పెన్ పవర్:** ఏపీలో ఏకంగా 55 మంది ప్రభుత్వ వైద్యులను విధుల నుండి తొలగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మొత్తం 78 మందిలో 23 మంది ప్రభుత్వానికి సరియైన సమాధానం ఇవ్వగా, మిగిలిన వారిని విధుల నుండి తొలగించారు. ఒకేసారి భారీ సంఖ్యలో వైద్యులను తొలగించడం వెనుక పెద్ద కారణమే ఉంది. అదేమిటో తెలుసుకుందాం.కృష్ణా జిల్లా ఉయ్యూరుకు చెందిన మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ ఫిర్యాదు మేరకు ఈ చర్యలు తీసుకున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా, సెలవు పెట్టకుండా కొందరు వైద్యులు విధులకు డుమ్మా కొడుతూ.. వేతనాలు పొందుతున్నట్లు శ్రీనివాస్ గౌడ్ ఏకంగా లోకాయుక్తకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుతో ప్రభుత్వం పలు మార్లు వైద్యులకు షోకాజ్ నోటీసులు కూడా జారీ చేసింది. మొత్తం 78 మంది వైద్యులు విధులకు గైర్హాజరు అవుతున్నట్లు ప్రభుత్వం గుర్తించింది. వీరిలో కొందరు ప్రొఫెసర్ లు కాగా, మరికొందరు అసిస్టెంట్ ప్రొఫెసర్లు కావడం విశేషం. రోగులకు సేవలు అందించాల్సిన వీరు, విధులకు గైర్హాజరు కావడంపై లోకాయుక్తతో పాటు ప్రభుత్వం సీరియస్ గా పరిగణించింది.దీనితో 78 మంది ప్రొఫెసర్ అసోసియేట్ ప్రొఫెసర్ లకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఈ నోటీసులకు 23 మంది స్పందించి సరియైన సమాధానం ఇచ్చినట్లు సమాచారం. మిగిలిన వారు సమాధానం ఇవ్వక పోవడంతో మరోమారు నోటీసులు జారీ చేసినట్లు తెలుస్తోంది. ఆ నోటీసులకు కూడా ఎటువంటి సమాధానం ఇవ్వక పోవడంతో, చేసేదేమి లేక ప్రభుత్వం తగు చర్యలు తీసుకున్నట్లు సమాచారం. షోకాజ్ నోటీసులకు స్పందించని 55 మందిని విధుల నుండి ప్రభుత్వం తొలగించింది. ఈ మేరకు 55 మందిని తొలగించినట్లు లోకాయుక్తకు ప్రభుత్వం సమాచారం అందజేసింది.కాగా ఖాళీగా ఉన్న పోస్టులను ప్రభుత్వం భర్తీ చేసే చర్యలు తీసుకోనున్నట్లు సమాచారం. సాధ్యమైనంత త్వరగా భర్తీ చేసి, రోగులకు ఇబ్బంది కలగకుండా చూసేలా ప్రభుత్వం కృషి చేయనుంది. మొత్తం మీద 2023లో అందిన ఫిర్యాదు మేరకు లోకాయుక్త తీసుకున్న చొరవతో విధులకు గైర్హాజరు అవుతున్న 55 మందిని విధుల నుండి తొలగించడం ఇప్పుడు సంచలనంగా మారింది. ఎట్టకేలకు రెండేళ్ల తర్వాత చర్యలు తీసుకున్నారని, ఇలాంటి వైద్యులపై ప్రభుత్వం ఓ కన్నేసి ఉంచాలని ప్రజలు కోరుతున్నారు.వైద్యో నారాయణో హరి అంటారు. వైద్యుడు దేవుడితో సమానంగా భావించే సమాజంలో ఉంటూ.. విధుల పట్ల అశ్రద్ధ వహించే వైద్యులపై చర్యలు తీసుకోవాలన్న డిమాండ్ ఇప్పుడు వినిపిస్తోంది. అసలే రానున్నది ఎండా కాలం. వడదెబ్బ సోకే అవకాశాలు ఎక్కువ. అలాగే పలు రకాల వ్యాధుల భయం కూడా ప్రజల్లో ఉన్న పరిస్థితుల్లో వైద్య ఆరోగ్య శాఖ వైద్యశాలల తీరుతెన్నులపై ఓ నిఘా ఉంచాలని, అర్హత లేకుండా వైద్యం చేసే వ్యక్తులను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

నాగేశ్వర రావు
(నగేష్ బూర్తి), సీనియర్ జర్నలిస్టు
7702262666

# ఆస్ట్రేలియాతో తొలి మ్యాచ్.. ప్లేయింగ్ 11 ప్రకటించిన ఇంగ్లాండ్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఛాంపియన్స్ ట్రోఫీలో భాగంగా ఇంగ్లాండ్ తొలి మ్యాచ్ కు సిద్ధమవుతుంది. శనివారం (ఫిబ్రవరి 22) ఆస్ట్రేలియాతో తొలి మ్యాచ్ ఆడనుంది. లాహోర్‌లోని గడాఫీ స్టేడియంలో ఈ మ్యాచ్ జరగనుంది. టోర్నమెంట్ లో ఇది నాలుగో మ్యాచ్ కాగా.. ఇరు జట్లకు ఇదే తొలి మ్యాచ్. గ్రూప్ బి లో ఇంగ్లాండ్, ఆస్ట్రేలియాతో పాటు సౌతాఫ్రికా, ఆఫ్ఘనిస్తాన్ జట్లు కూడా ఉన్నాయి. రెండు జట్లు పటిష్టంగా ఉండడంతో ఈ మ్యాచ్ కు భారీ హైప్ నెలకొంది. మ్యాచ్ భారత కాలమాన ప్రకారం మధ్యాహ్నం 2:30 గంటలకు జరుగుతుంది.

ఈ మ్యాచ్ కు ఒక రోజు ముందు ఇంగ్లాండ్ తమ ప్లేయింగ్ 11 ప్రకటించింది. ఫిల్ సాల్ట్, బెన్ డకెట్ ఓపెనింగ్ చేస్తారు. మూడో స్థానంలో ఇంగ్లాండ్ జేమీ స్మిత్ కు అవకాశం ఇచ్చింది. జో రూట్, హ్యారీ బ్రూక్, జోస్ బట్లర్ వరుసగా నాలుగు, ఐదు, ఆరో స్థానంలో బ్యాటింగ్ కు వస్తారు. బ్యాటింగ్ ఆల్ రౌండర్ గా లియామ్ లివింగ్‌స్టోన్, బౌలింగ్ ఆల్ రౌండర్ గా బ్రైడాన్ కార్స్ తుది జట్టులో అర్హత సాధించారు. ఫాస్ట్ బౌలర్లుగా జోఫ్రా ఆర్చర్, మార్క్ వుడ్ లు ఎంపికయ్యారు. ఏకైక స్పిన్నర్ గా ఆదిల్ రషీద్ ప్లేయింగ్ 11 లో కొనసాగుతాడు.

ఇటీవలే కాలంలో వన్డేల్లో ఇంగ్లాండ్ ప్రదర్శన ఏమీ బాగాలేదు. ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు భారత్ తో వన్డే సిరీస్ 0-3 తేడాతో క్లీన్ స్వీప్ అయింది. జట్టులో స్టార్ ఆటగాళ్లు ఉన్నప్పటికీ ఎవరూ కూడా నిలకడగా రాణించలేకపోతున్నారు. మరోవైపు ఆస్ట్రేలియా కూడా శ్రీలంకపై తాజాగా వన్డే సిరీస్ ను 0-2 తేడాతో కోల్పోయింది. పైగా స్టార్ బౌలర్లు కమ్మిన్స్, హేజల్ వుడ్, స్టార్క్ ఆ జట్టులో లేరు. దీంతో కంగారూల జట్టు కూడా బలహీనంగా కనిపిస్తుంది.

**ఆస్ట్రేలియాతో జరిగే ఛాంపియన్స్ ట్రోఫీకి ఇంగ్లాండ్ తుది జట్టు:**

ఫిల్ సాల్ట్, బెన్ డకెట్, జేమీ స్మిత్ (వికెట్ కీపర్) , జో రూట్, హ్యారీ బ్రూక్, జోస్ బట్లర్ (కెప్టెన్), లియామ్ లివింగ్‌స్టోన్, బ్రైడాన్ కార్స్, జోఫ్రా ఆర్చర్, ఆదిల్ రషీద్, మార్క్ వుడ్

# బంగ్లాను వణికించాడు: స్టార్క్‌ను వెనక్కి నెట్టి షమీ ఆల్ టైం రికార్డ్



**హైదరాబాద్ పెన్ పవర్:** బంగ్లాదేశ్ తో దుబాయ్ వేదికగా గురువారం (ఫిబ్రవరి 20) జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ తొలి మ్యాచ్ లో టీమిండియా స్టార్ ఫాస్ట్ బౌలర్ మహమ్మద్ షమీ అదరగొట్టాడు. ఐదు వికెట్లు పడగొట్టి బంగ్లాను వణికించాడు. ఈ అద్భుత ప్రదర్శనతో షమీ వన్డేల్లో తన 200 వికెట్లను పూర్తి చేసుకున్నాడు. జేకర్ అలీ వికెట్ తో షమీ ఈ ఘనత అందుకున్నాడు. దీంతో స్టార్క్ తర్వాత వన్డేల్లో ఫాస్టెస్ట్ 200 వికెట్లు తీసుకున్న రెండో బౌలర్ గా నిలిచాడు. వన్డేల్లో వేగంగా 200 వికెట్లు తీసుకున్న రికార్డ్ స్టార్క్ పేరిట ఉంది.

102 ఇన్నింగ్స్ ల్లో స్టార్క్ ఈ ఘనతను అందుకున్నాడు. మరోవైపు షమీ 104 ఇన్నింగ్స్ ల్లో 200 వికెట్లు పడగొట్టి పాకిస్థాన్ మాజీ స్పిన్నర్ సక్లైన్ ముస్తాఖ్ సరసన చేరాడు. బంతుల పరంగా వేగంగా 200 వికెట్లు పడగొట్టిన రికార్డ్ మాత్రం షమీ దక్కించుకున్నాడు. 200 వికెట్లు తీసుకోవడానికి షమీకి 5126 బంతులు అవసరం కాగా.. స్టార్క్ 5240 బంతుల్లో ఈ ఘనత సాధించాడు. సక్లైన్ ముస్తాఖ్, బ్రెట్ లీ, బోల్ట్ వరుసగా మూడు, నాలుగు, ఐదు స్థానాల్లో నిలిచారు. ఐసీసీ టోర్నమెంట్స్ లో భారత్ తరపున అత్యధిక వికెట్లు తీసుకున్న బౌలర్ గాను షమీ మరో రికార్డ్ తన ఖాతాలో వేసుకున్నాడు. ఇప్పటివరకు షమీ ఐసీసీ టోర్నీల్లో 60 వికెట్లు పడగొట్టాడు. దీంతో టీమిండియా మాజీ ఫాస్ట్ బౌలర్ జహీర్ ఖాన్ (59) ను వెనక్కి నెట్టాడు. 2023 వన్డే వరల్డ్ ఫైనల్లో చివరి ఐసీసీ టోర్నీ ఆడిన షమీ.. 14 నెలల తర్వాత రీ ఎంట్రీ లో అదరగొట్టాడు. తనకు బాగా కలిసొచ్చిన ఐసీసీ టోర్నీలో వికెట్ల వర్షం కురిపించాడు. 34 ఏళ్ళ షమీ ఓవరాల్ గా టెస్ట్ క్రికెట్ లో 229.. వన్డేల్లో 202.. టీ20ల్లో 27 వికెట్లు పడగొట్టాడు.

# దంచికొట్టిన సఫారీలు.. ఆఫ్ఘనిస్తాన్ ముందు భారీ లక్ష్యం





**హైదరాబాద్ పెన్ పవర్:** ఛాంపియన్స్ ట్రోఫీని సౌతాఫ్రికా గ్రాండ్ గా ప్రారంభించింది. కరాచీ నేషనల్ స్టేడియంలో ఆఫ్ఘనిస్తాన్ తో జరుగుతున్న మ్యాచ్ లో బ్యాటింగ్ లో దుమ్ములేపింది. ఆఫ్ఘన్ బౌలర్లపై ఆధిపత్యం చూపిస్తూ భారీ స్కోర్ చేసింది. ఓపెనర్ ర్యాన్ రికెల్టన్(103: 106 బంతుల్లో.. 7 ఫోర్లు, సిక్సర్) సెంచరీతో పాటు కెప్టెన్ బవుమా(58), రాస్సీ వాన్ డెర్ డస్సెన్(52),ఐడెన్ మార్క్రామ్(52) హాఫ్ సెంచరీలతో నిర్ణీత 50 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 315 పరుగుల భారీ స్కోర్ చేసింది. ఈ మ్యాచ్ లో సౌతాఫ్రికా టాస్ గెలిచి బ్యాటింగ్ తీసుకుంది. ఆరంభంలోనే ఆ జట్టు వికెట్ కోల్పోయింది. టోనీ డి జోర్జి 11 పరుగులు చేసి నబీ బౌలింగ్ లో ఔటయ్యాడు. ఈ దశలో కెప్టెన్ ఓపెనర్ రికెల్టన్, బవుమా ఇన్నింగ్స్ ను ముందు తీసుకెళ్లారు. ఆఫ్ఘన్ బౌలర్లను ఈజీగా ఆడిస్తూ భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. రెండో వికెట్ కు ఏకంగా 129 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పి భారీ స్కోర్ కు బాటలు వేశారు. ఈ క్రమంలో వీరిద్దరూ హాఫ్ సెంచరీలు పూర్తి చేసుకున్నారు. హాఫ్ సెంచరీ తర్వాత బవుమా(58) ఔటైనా.. వాన్ డెర్ డస్సెన్ సహకారంతో రికెల్టన్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. మిల్లర్ విఫలమైనా డస్సెన్, మార్కరం హాఫ్ సెంచరీలతో సౌతాఫ్రికా స్కోర్ బోర్డును 300 పరుగులు దాటించారు. ఆఫ్ఘనిస్తాన్ బౌలర్లలో మహమ్మద్ నబీ రెండు వికెట్లు పడగొట్టాడు. ఫరూఖీ, ఒమర్జాయ్, నూర్ అహ్మద్ తలో వికెట్ పడగొట్టారు.

ఎరుపు రంగులో పూనమ్ బజ్వా వాలెంటైన్స్ డే సొగసు



# కీర్తి ఇక గ్లామర్ టచ్చింగులే.. ఎందుకంటే..?



మహానటి కీర్తి సురేష్ పెళ్లి తర్వాత కెరీర్ పరిస్థితి ఏంటన్నది తెలియాల్సి ఉంది. ఇన్నాళ్లు సౌత్ లో కథానాయికగా మెప్పించిన అమ్మడు బేబీ జాన్ తో బాలీవుడ్ ఎంట్రీ ఇచ్చింది. ఆ సినిమాలో కీర్తి సురేష్ ఎప్పుడు లేని విధంగా గ్లామర్ షోతో అదరగొట్టేసింది. ఇన్నాళ్లు సౌత్ లో స్కిన్ షోకి కాస్త మొహమాట పడిన కీర్తి సడెన్ గా బీ టౌన్ వెళ్లగానే తన పంథా మార్చేసింది. బాలీవుడ్ లో కేవలం యాక్టింగ్ తోనే మెప్పించడం అన్నది చాలా కష్టం. అందుకే అక్కడికి వెళ్లిన భామలంతా కూడా గ్లామర్ క్వీన్ గా మారుతుంటారు. బేబీ జాన్ కోసం కీర్తి చేసిన థై షో స్పెషల్ డిస్కషన్ కి దారి తీసింది. ఐతే పెళ్లి తర్వాత మామూలుగా అయితే ఏ హీరోయిన్ అయినా గ్లామర్ షో తగ్గిస్తారు. కానీ కీర్తి మాత్రం రివర్స్ లో ఆఫ్టర్ మ్యారేజ్ రెచ్చిపోతుంది. ఈ తికమక కాస్త కన్ ఫ్యూజ్ గానే ఉన్నా ఇదంతా కీర్తి సురేష్ ఒక ప్లాన్ ప్రకారమే చేస్తుందని తెలుస్తుంది.కీర్తి సురేష్ ప్లాన్ ప్రకారం పెళ్లైన తర్వాత ఆఫర్లు కష్టంగా ఉంటాయి. ముఖ్యంగా గ్లామర్ షో చేయాల్సి వస్తుంది. అదే ముందుగానే గ్లామర్ షోకి రెడీ అనే హింట్ ఇస్తే అన్ని రకాల పాత్రలు వస్తాయి. ఈ విషయాన్ని కనిపెట్టిన అమ్మడు బేబీ జాన్ లో అందాలతో అదరగొట్టేసింది. కీర్తి సురేష్ ఈ నయా ప్లాన్ ఆమెకు ఏమేరకు మైలేజ్ తెచ్చి పెడుతుందో చూడాలి.

ప్రస్తుతం అమ్మడు తమిళ్ లో రెండు సినిమాలు చేస్తుంది. అందులో ఒకటి రివాల్వర్ రీటా కాగా మరోటి కన్నివేడి. ఇవే కాదు బేబీ జాన్ లో అమ్మడి గ్లామర్ షో చూసిన బాలీవుడ్ మేకర్స్ కీర్తి సురేష్ కి ఆఫర్లు ఇస్తున్నారట. సౌత్ లో మహానటి గా మెప్పించి నేషనల్ అవార్డు సైతం దక్కించుకున్న కీర్తి సురేష్ నార్త్ ఆడియన్స్ కోసం మాత్రం తన అందాల ప్రదర్శనకు రెడీ అయ్యింది. బేబీ జాన్ అమ్మడికి అంత ఎంకరేజింగ్ ఇవ్వకపోయినా బాలీవుడ్ నుంచి బాగానే అవకాశాలు అందుకుంటుందని టాక్. ఇక అమ్మడి తెలుగు సినిమాల విషయానికి వస్తే చిరంజీవి తో భోళా శంకర్ తో ఫ్లాప్ ఫేస్ చేసిన అమ్మడు మరో ఛాన్స్ అందుకోలేదు. ఐతే తెలుగులో ఎలాంటి ఆఫర్ వచ్చినా అమ్మడు రెడీ అనేస్తుంది.



తెలుగు అమ్మాయిగా ప్రగ్యా జైస్వాల్ నటించింది

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com